జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php




సంపుటి 16 సంచిక 45 విశాఖపట్నం శనివారం 07 అక్టోబరు 2023 8 పేజీలు వెల : 5.00



## విశాఖ మెట్రోకు..

# వడివడిగా అడుగులు..

## 4 కారిడార్లు, 42 స్టేషన్లు..

విశాఖపట్నం, ప్రజాపాలన ప్రతినిధి: విశాఖ లో మెట్రో కు వడివడిగా అడుగులు పడుతున్నాయి. వచ్చే ఏడాది జనవరి 15న మెట్రో రైలు పనులకు పునాది వేయాలని రాష్ట్ర ప్రభుత్వం సూత్ర ప్రాయంగా నిర్ణయించింది. ఇటీవల విశాఖకు వచ్చిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్‌రెడ్డి నిర్వహించిన అభివృద్ధి పనుల సమీక్షలో మెట్రో రైలు అంశం పైనే కీలక చర్చ జరిగింది. ఇప్పటికే మెట్రో కు డీ పి అర్ పూర్తయినా మెట్రో వయబుల్ కాని రూట్లలో ఆధునాతన ట్రామ్ కు కూడా డీ పి అర్ లు సిద్ధం చేయాలని, నిధులు సమీకరణకు అవకాశాలను అన్వేషించాలని ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ కు సూచించారు.రాష్ట్ర ప్రతిపాదిత పాలనా రాజధాని గా విశాఖ ను ప్రకటించింది స్వయంగా ముఖ్యమంత్రి తన నివాసాన్ని షిఫ్ట్ చేస్తున్న నేపథ్యంలో ప్రజా రవాణా వ్యవస్థను అప్ గ్రేడ్ చేయాలని నిర్ణయించింది ఇప్పటికే పెరుగుతున్న రవాణా అవసరాలను తీర్చే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విశాఖపట్నంలో మెట్రో రైలు నిర్మాణంపై దృష్టి పెట్టింది. 2021 అంచనాల ప్రకారం విశాఖపట్నంలో జనాభా 25 లక్షలకు మించి ఉంది. మెట్రో రైలును ప్లాన్ చేసిన శివారు ప్రాంతాలను కలుపుకుంటే ఆ మొత్తం జనాభా 41 లక్షలు దాటుతుంది. ఈ నేపథ్యంలో వయబిలిటి పై సర్వే పూర్తి చేసి డి పీ అర్ ల పై దృష్టి సారించింది ప్రభుత్వం.

**జనవరి 15 న శంకుస్థాపన..**

రేపటి దసరా తర్వాత విశాఖపట్టణాన్ని పరిపాలన రాజధానిగా ప్రకటించిన నేపథ్యంలో నగర ప్రజా రవాణా వ్యవస్థను మెరుగుపరచడం ప్రాధాన్యత అంశంగా మారింది. మెట్రో రైలును ప్రవేశపెట్టడం వల్ల ట్రాఫిక్ రద్దీని తగ్గించడంతోపాటు ప్రయాణికుల విలువైన సమయం ఆదా అవుతుందన్న లక్ష్యంతో మెట్రో రైలు ప్రతిపాదనలు రూపు దిద్దుకుంటున్నాయి. 2024 జనవరి 15న మెట్రో రైలు పనులకు శంకుస్థాపన చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సూత్ర ప్రాయంగా నిర్ణయించింది.

**4 కారిడార్లు, 42 స్టేషన్ లు**

ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ ప్రారంభ దశలో 42 మెట్రో స్టేషన్లను కలిగి ఉన్న నాలుగు కారిడార్ల నిర్మాణాన్ని కలిగి ఉండే విధంగా ప్రతిపాదనలు సిద్ధం అయ్యాయి.

కారిడార్-1: 34.40 కిలో మీటర్ల మేర విస్తరించి, స్టీల్ ప్లాంట్ గేట్ నుండి కొమ్మాది జంక్షన్ వరకు విస్తరించి ఉందనుంది.

కారిడార్-2: 5.07 కిలో మీటర్లు కవర్ చేస్తూ గురుద్వారా నుంచి పాత పోస్టాఫీసు ను కలుపనుంది.

కారిడార్-3: 6.75 కిలో మీటర్ల మేర చుట్టుముట్టి, తాటిచెట్లపాలెం నుండి చిన్న వాల్తేరు వరకు నడవనుంది.

కారిడార్-4

కొమ్మాదికి నుండి భోగాపురం విమానాశ్రయం వరకు ఈ నాలుగు కారిడార్లు సమిష్టిగా 42 స్టేషన్లు, రెండు డిపోల తో సమగ్ర మెట్రోను సృష్టించే విధంగా డీ పీ అర్ తయారైంది..

మెట్రో మాత్రమే కాదు, ట్రామ్ కూడా.. అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలతో మెట్రోను అనుసంధానం చేయడం వీలు కాదు కాబట్టి ప్రధాన జంక్షన్లను అనుసంధానించే లక్ష్యంతో బీచ్ రోడ్డు వెంబడి అధునాతన ట్రామ్ కారిడార్ ను ఏర్పాటు చేయాలన్న ఆలోచన కూడా ప్రభుత్వానికి ఉంది. ఈ ట్రామ్ వ్యవస్థ మొత్తం 60.05 కిలో మీటర్ల దూరాన్ని కలిగి ఉండనుంది. ఈ ఆధునిక ట్రావ్ం నెట్‌వర్క్ కోసం నాలుగు కారిడార్‌లను రూపొందించనున్నారు. ఒక కారిడార్ కోస్టల్ బ్యాటరీ నుండి భీమిలి వరకు విస్తరించి ఉంటుంది, మరొకటి ఉక్కు కర్మాగారాన్ని అనకాపల్లికు అనుసంధానం చేస్తుంది. ఎన్ ఎ డీ జంక్షన్ నుండి పెందుర్తి వరకు ఒక ట్రామ్ కారిడార్ ను ప్రతిపాదించబడింది.

# చరిత్రలో తొలిసారి

**ఈ ఆసియా క్రీడల్లో భారత్‌కు ఖాయమైన వంద పతకాలు..**




హాంగ్జౌ: చైనాలోని హాంగ్జౌ వేదికగా జరుగుతున్న ఆసియా క్రీడల్లో భారత క్రీడాకారులు పతకాల పంట పండిస్తున్నారు. ఇప్పటికే భారత్ పతకాల సంఖ్య 91 కి చేరింది. అందులో 21 స్వర్ణాలు, 33 రజతాలు, 37 కాంస్యాలు ఉన్నాయి. వివిధ క్రీడాంశాల్లో మరో 9 పతకాలు ఖాయమయ్యాయి. దాంతో ఈ ఆసియా క్రీడల్లో భారత్ ఖాతాలో వంద పతకాలు చేరనున్నాయి. ఆసియా క్రీడల చరిత్రలో భారత్ ఏకంగా 100 పతకాలు సాధించడం ఇదే తొలిసారి కాబోతోంది. కాగా, సెప్టెంబర్ 24న ప్రారంభమైన ఈ ఆసియా క్రీడల్లో భారత్ ఆది నుంచి గతం కంటే మెరుగైన ప్రదర్శన కనబరుస్తోంది. తొలి రోజు నుంచి భారత పతకాల జోరు కొనసాగుతున్నది. దాంతో ఆసియాడ్ చరిత్రలో తొలిసారిగా ఇప్పుడు భారత్ ఖాతాలో 100 పతకాలు చేరబోతున్నాయి. గతంలో 2018 ఆసియా క్రీడల్లో భారత్ సాధించిన 70 పతకాలే ఇప్పటివరకు రికార్డుగా ఉంది. ఇప్పటికే ఆ రికార్డు బద్దలు కాగా, ఇప్పుడు ఏకంగా 100 పతకాల మార్కు దిశగా భారత్ దూసుకుపోతున్నది.

# మీరు వాగ్దానాలను మర్చిపోయారా : ప్రియాంక గాంధీ



న్యూఢిల్లీ : మీరు వాగ్దానాలు, ప్రమాణాలను మర్చిపోయారా అంటూ కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ బిజెపిని సూటిగా ప్రశ్నించారు. రాహుల్ గాంధీ ఫొటోను రావణాసురుడి రూపంలోకి మార్చి బిజెపి తన ఖాతాలో పోస్ట్ చేయడంపై ఆవె మండిపడ్డారు. " మోడీజీ, నడ్డాజీ రాజకీయాలను, రాజకీయ చర్చలను మీరు ఏ స్థాయికి దిగజార్చాలనుకుంటున్నారు? మీ పార్టీ అధికారిక ఎక్స్ (ట్విటర్ ) ఖాతాలో హింసాత్మక, రెచ్చగొట్టే విధంగా ఉన్న పోస్టర్లు, ఫొటోలు పోస్ట్ చేయడంతో మీరు ఏకీభవిస్తున్నారా? ఇంకా సమయం ముగియలేదు.. ఇప్పటికైనా నిజాయితీగా ఉండండి. ప్రజలకు మీరిచ్చిన వాగ్దానాలు, చేసిన ప్రమాణాలను మర్చిపోయారా?" అని ప్రియాంక హిందీలో ట్వీట్ చేశారు. రాహుల్ గాంధీ ఫొటోను రావణాసురుడి రూపంలోకి మార్చి బిజెపి గురువారం ట్విటర్‌లో పోస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఈ ఫొటోపై కాంగ్రెస్ తీవ్రంగా స్పందించింది. ఈ చర్య భారతీయ సమకాలీన, రాజకీయ వ్యవస్థలో శతృత్వాన్ని, విభేధాలను సృష్టించడమేనని స్పష్టం చేసింది. రాహుల్ గాంధీ ఫొటోకు గ్రాఫిక్స్‌ను జోడించి పోస్ట్ చేయడం సిగ్గు చేటని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కె.సి. వేణుగోపాల్ వ్యాఖ్యానించారు.

# ఢిల్లీలో బిజీబిజీగా సీఎం జగన్..

## అమిత్‌షా తో ప్రత్యేక భేటీ..



ఢిల్లీ: ఏపీ సీఎం జగన్ హస్తినలో రెండో రోజు బిజీ బిజీగా గడిపారు. కేంద్ర హెూంమంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో వామపక్ష తీవ్రవాద ప్రభావిత రాష్ట్రాల ముఖ్యమంత్రుల సదస్సులో సీఎం జగన్ పాల్గొన్నారు. కేంద్ర హెూంమంత్రి అమిత్‌షాతో భేటీ అయ్యి..కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన రాజకీయ అంశాలపై చర్చించినట్లు తెలుస్తోంది. అలాగే రాష్ట్రానికి రావాల్సిన నిధులు, పెండింగ్ అంశాలపై చర్చించారు. ఇక కేంద్ర హెూంమంత్రి అమిత్‌షాతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు సీఎం జగన్. వాళ్లిద్దరి మధ్య కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన పెండింగ్ అంశాలతో పాటు రాజకీయపరమైన చర్చ జరిగింది. ఇక దాంతోపాటు స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్, చంద్రబాబు అరెస్టు పైనా కూడా చర్చ జరిగినట్లు తెలుస్తోంది. కాగా కేంద్ర హెూంమంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగిన వామపక్ష తీవ్రవాద ప్రభావిత రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమీక్షలో సీఎం జగన్ పాల్గొన్నారు. తెలంగాణ నుంచి ఇద్దరు ఉన్నతాధికారులు ఈ భేటీకి హాజరయ్యారు. వామపక్ష తీవ్రవాదాన్ని పూర్తిగా తుడిచిపెట్టాలన్న ప్రయత్నాల్లో ఉన్న కేంద్ర సర్కార్..తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో 17వేల 600 కిలోమీటర్ల పొడవైన రోడ్ల నిర్మాణాన్ని చేపబడుతోంది. మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతాల్లో టెలికాం సేవల విస్తరణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గత నాలుగు దశాబ్ధాలుగా వామపక్ష తీవ్రవాద సమస్యపై పోరాడుతోందని తెలిపారు సీఎం జగన్.

# రెండు మూడు రోజుల్లో టీడీపీ-జనసేన ఉమ్మడి కార్యాచరణ.. పవన్



అమరావతి: రెండు మూడు రోజుల్లో టీడీపీ-జనసేన ఉమ్మడి కార్యాచరణను ప్రకటిస్తామని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. మంగళగిరిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ టీడీపీ-జనసేన సమన్వయ కమిటీ ఛైర్మన్ గా నాదెండ్ల మనోహర్ ఉంటారని, రెండు పార్టీల మధ్య సమన్వయం కోసం కమిటీ ఏర్పాటు అన్నారు. ఉమ్మడి కార్యాచరణ ప్రకారం ముందుకెళ్తామన్నారు. వైసీపీ వ్యతిరేక ఓటింగ్ చీలకుండా చూడటమే తమ ఉద్దేశమన్నారు. జీ 20 సదస్సు జరుగుతుంటే చంద్రబాబు ను అరెస్ట్ చేశారన్నారు. రాష్ట్రాన్ని నడిపే అధికారులకు కూడా 20వ తేదీ వచ్చేవరకు జీతాలు రాలేని పరిస్థితి నెలకొందని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. "ఐఏఎస్‌లకు సకాలంలో జీతాలు ఇవ్వలేని స్థితిలో ఏపీ ప్రభుత్వం ఉంది. ఐఏఎస్‌ల జీతాలు మళ్లించారు.. ఇది రాజ్యాంగ ఉల్లంఘన. రాజ్యాంగ ఉల్లంఘన వైకాపాకు సహజ గుణంగా మారింది. అసమర్థ ప్రభుత్వ పాలనలో సమస్యలు లేవనెత్తితే దాడులు చేస్తారు. సమస్యలు లేవనెత్తితే ప్రభుత్వానికి జవాబుదారీతనం లేదు. కేసులు వాయిదా వేయించుకోవడానికే జగన్, ఎంపీలు దిల్లీ వెళ్తున్నారా?" అని పవన్ ప్రశ్నించారు.



## బెయిల్, కస్టడీ పిటిషన్లపై తీర్పు సోమవారానికి వాయిదా

అమరావతి: నైపుణ్యాభివృద్ధి సంస్థ కేసులో తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు బెయిల్, కస్టడీ పిటిషన్లపై వాదనలు ముగిశాయి. చంద్రబాబు వేసిన బెయిల్ పిటిషన్, పోలీసులు వేసిన కస్టడీ పిటిషన్లనై ఏసీబీ కోర్టులో విచారణ జరిగింది. ఈ కేసులో తుది తీర్పును ఏసీబీ కోర్టు సోమవారానికి వాయిదా వేసింది. ఈ కేసుపై సోమవారం ఏసీబీ కోర్టు తీర్పు వెల్లడించనుంది.



## పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం



ప్రజాపాలన,( ఎస్ఆర్ పురం- ప్రతినిధి): ఎస్ఆర్ పురం మండలం పద్మాపురం సచివాలయం లో జగనన్న సురక్ష కార్యక్రమం సర్పంచ్ భాస్కర్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల ఇంటి వద్దకే వైద్యం అందించాలని ఉద్దేశంతో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. అదేవిధంగా పేద ప్రజలు ఆరోగ్యవంతమైన జీవితాన్ని అందించాలని భావనతో జగనన్న సురక్ష ద్వారా ఉచిత మందులు, ఉచిత వైద్య పరీక్షలు మొదలగు వ్యాధి నివారణకు తగిన వైద్యం అందించడం జరుగుతుందని అన్నారు. అనంతరం వైద్యులకు ఉచిత మందులను పంపిణీ చేశారు. వివిధ రకాల స్టాల్ ను ప్రజాప్రతినిధులు అధికారులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణయ్య తాసిల్దార్ లోకనాథం పెళ్లయి డాక్టర్ బాలసుబ్రహ్మణ్యం సందీప్ రాజు మండల పార్టీ కన్వీనర్ మనీ , సర్పంచ్ దిలీప్ రెడ్డి మార్కొండయ్య ,నాయకులు లోకనాథ రాజు, జనార్ధన్ ,యుగంధర్ రెడ్డి, ఆశ వర్కర్లు, వైద్య బృందం, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు ,తదితరులు పాల్గొన్నారు.

## మంచి నీటి వసతులు లేవు... వీది లైట్స్ లేవు...



యర్రావారి పాలెం మండలం, అక్టోబర్ 05 (ప్రజాపాలన న్యూస్) యర్రావారి పాలెం మండలం, పలు పంచాయతీలో "బాబుతో నేను" అనే కార్యక్రమంలో ఇంటి ఇంటికి తిరుగుతూ చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ గురించి వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ... భరోసా కనిపిస్తూ ముందుకు సాగుతున్నారు. గత కొద్దిరోజులుగా పలు గ్రామాలలో పర్యటిస్తున్న సుధా రెడ్డి. చింత గుంట, కమ్మల్ల పంచాయతీలో కమలయ్య గారి పల్లి, తూర్పుపల్లి, తాటిమాకులపల్లి, యనమల పల్లి, మంది రెడ్డి గారి పల్లి, తెట్టపల్లి, వెద్దేవాండ్ల పల్లి, పచ్చారవాండ్ల పల్లి, కార్ల వాండ్ల పల్లి పలు పంచాయతీల పర్యటనలో గ్రామస్తులు పలు సమస్యలను సుధా రెడ్డికి వివరించారు. సమస్యలలో ముఖ్యంగా తాగడానికి నీళ్ళు లేక ఇబ్బందులు పడుతున్నట్లు... నెలలు గడుస్తున్నా వీధిలైట్లు వెలగడం లేదని పిల్లలు, వృద్ధులు బయట తిరగడానికి కూడా భయపడుతున్నట్లు గ్రామస్థులు తెలిపారు. అధికారులకి సమస్యలు వివరించినప్పటికీ ఇటువంటి స్పందన లేదని సుధా రెడ్డికి వివరంచారు. చంద్రగిరి నియోజకవర్గం కోట్ల రూపాయలతో అభివృద్ధి చెందింది అని ఎమ్మెల్యే గొప్పలు చెప్పుకుంటూ ఉంటాడు. గ్రామాలలో పర్యటిస్తే తెలుస్తుంది. గ్రామాలలో గ్రామస్తుల పరిస్థితులు మాత్రం ఎటువంటి అభివృద్ధి జరగలేదని, గ్రామాలలో సమస్యలను రాజకీయ నాయకులు సైతం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న చిన్న సమస్యలతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారని... అధికారులు స్పందించి గ్రామాలలోని చిన్నిపాటి సమస్యలను తీర్చగలరని పులివర్తి సుధా రెడ్డి కోరారు.

## సమాజం పట్ల బాధ్యత పెరుగుతుంది: ఆర్ ఏ సి చైర్మన్ రాయల శ్రీనివాసులు




పల్నాడు జిల్లా .నరసరావుపేట. . అక్టోబర్ 6 (ప్రజాపాలన ప్రతినిధి): పల్నాడు జిల్లా నరసరావుపేట కృష్ణవేణి డిగ్రీ కాలేజ్ క్యాంపస్ లో శు క్రవారం నరసరావుపేట రోటారెక్ట్ క్లబ్ కృష్ణవేణి డిగ్రీ కాలేజ్ ప్రమాణ స్వీకరానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన నరసరావుపేట రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు మరియు ఆర్.ఏ.సి. చైర్మన్ రాయల శ్రీనివాసరావు, రోటరీ క్లబ్ మాజీ సెక్రెటరీ మరియు ఆంధ్ర రీజినల్ రోటారెక్ట్ చైర్మన్ పులిపాటి రమేష్, రోటరీ క్లబ్ డైరెక్టర్ యస్.కె. జిలాని మాలిక్, కృష్ణవేణి డిగ్రీ కాలేజీ డైరెక్టర్ క్రోసూరి వీర రాఘవులు, కృష్ణవేణి డిగ్రీ కాలేజ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ బాల కోటేశ్వరరావు, రోటారెక్ట్ క్లబ్ మాజీ అధ్యక్షులు కోటి రెడ్డి తదితరులు విచ్చేశారు.రోటారెక్ట్ క్లబ్ నూతన కమిటి అధ్యక్షులుగా పొట్టు మూర్తి శ్రీహరి, సెక్రెటరీగా షేక్ సాదియా, ట్రెజరర్ గా మురుగుల రవినాథ్, తదితరులు సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు రోటారెక్ట్ క్లబ్ లో ఉండటం వలన ప్రజలకు సేవ చేసే ప్రయోజనాలతో పాటు, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని, విద్యార్థి దశ నుండే సమాజం పట్ల బాధ్యత పెరిగి, చిన్న వయసులోనే మంచి చెడులపై విద్యార్థులకు అవగాహన పెరుగుతుందని పేర్కొన్నారు. విద్యార్థిని,విద్యార్థులతో పాటు, పాఠశాల కళాశాలలా యాజమాన్యాలు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులకు, రోటరీ క్లబ్, రోటారెక్ట్ క్లబ్ ల సేవల గురించి ప్రతి ఒక్కరికి తెలియజేసేలా మంచి మంచి సేవా కార్యక్రమాలు నిర్వహించాలని, మెడికల్ క్యాంపులు, మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలన్నారు. చివరిగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన వారికి దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు.

# ప్రకాశం బ్యారేజికి ఐసిఐడి ప్రతిష్టాత్మక వరల్డ్ హెరిటేజ్ ఇరిగేషన్ స్ట్రక్చర్స్ అవార్డు

ప్రజాపాలన, అమరావతి ప్రతినిధి: విజయవాడ వద్ద కృష్ణా నదిపై గల ప్రకాశం బ్యారేజికి ఇంటర్నేషనల్ కమీషన్ ఆన్ ఇరిగేషన్ అండ్ డ్రైనేజికు సంబంధించిన వరల్డ్ హెరిటేజ్ ఇరిగేషన్ స్ట్రక్చర్స్ అవార్డుకు ఎంపికైందని కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ,సెంట్రల్ వాటర్ కమీషన్ ఐసిఐడి డైరెక్టర్ అవంతి వర్మ ఈమేరకు రాష్ట్ర జలవనరుల శాఖ ముఖ్య కార్యదర్శికి వ్రాసిన ఒక లేఖలో తెలియజేశారు. వ్యవసాయంలో సమర్ధవంతంగా నీటిని వినియోగించే హెరిటేజ్ స్ట్రక్చర్లను గుర్తించేందుకు ఈరంగంలో పరిశోధనలు జరిపే పరిశోధకులను ప్రోత్సహించే లక్ష్యంతో ఐసిఐడి ఈఅవార్డులను ఏర్పాటు చేసిందని తెలిపారు. వరల్డ్ హెరిటేజ్ ఇరిగేషన్ స్ట్రక్చర్స్ -2023 అవార్డులకు ఐసిఐడి,ఐఎన్సిడిల తరపున నామినేషన్లు కోరగా వచ్చిన నామినేషన్లలో 19 నిర్మాణాలను ఈ అవార్డులకు ప్యానల్ జడ్జెస్ సిఫార్సు చేసి ఎంపిక చేయగా వాటిలో భారతదేశం నుండి 4 నిర్మాణాలను ఈవరల్డ్ హెరిటేజ్ ఇరిగేషన్ స్ట్రక్చర్స్-2023 అవార్డుకు ఎంపిక చేయడం జరిగిందని డైరెక్టర్ అవంతి వర్మ తెలియజేశారు.భారతదేశం నుండి ఎంపికైన 4 నిర్మాణాలలో కృష్ణా నదిపై గల ప్రకాశం బ్యారేజితో పాటు ఒడిస్సా లోని బలిధ్విహా ప్రాజెక్టు మరియు జయమంగళ ఆనకట్టలు, తమిళనాడులోని శ్రీవాయికుంటం ఆనకట్ట ఈఅవార్డుకు ఎంపికైనట్టు తెలిపారు.ఈవిధంగా ఎంపికైన నిర్మాణాలను వరల్డ్ హెరిటేజ్ ఇరిగేషన్ స్ట్రక్చర్లకు సంబంధించిన ఐసిఐడి రిజిష్టర్ లో నమోదు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ వరల్డ్ హెరిటేజ్ ఇరిగేషన్ స్ట్రక్చర్స్ అవార్డుకు ఎంపికైన రాష్ట్రాలకు నవంబరు 2నుండి 8 వరకూ విశాఖపట్నంలో జరిగే 25వ ఐసిఐడి కాంగ్రెస్ మరియు 74వ ఐఇసి సమావేశంలో ఈ అవార్డులను ఆయా రాష్ట్రాలకు ప్రదానం చేయనున్నట్టు డైరెక్టర్ అవంతి వర్మ తెలియ జేశారు.ఈసమావేశానికి సంబంధించిన ఆహ్వానపత్రికను త్వరలో ఆయా రాష్ట్రాలకు పంపడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.కావున ఈ అవార్డులకు ఎంపికైన రాష్ట్రాలు 25వ ఐసిఐడి కాంగ్రెస్ మరియు 74వ ఐఇసి సమావేశానికి హాజరగుటకు రిజిష్టర్ చేసుకోవాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

## కోట్ల రూపాయలతో పట్టణ అభివృద్ధి: ప్రభుత్వ విప్ గ్రంధి



భీమవరం, అక్టోబర్ 6 (ప్రజాపాలన ప్రతినిధి) : కోట్ల రూపాయలను వెచ్చించి భీమవరం పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. స్థానిక ఆరవ వార్డులో రూ. 39 లక్షల నిధులతో గాదిరాజువారి వీధిలో నిర్మించిన సిసి రోడ్డును ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగేళ్ల కాలంలో భీమవరం పట్టణంలో ప్రతి వార్డులోను ప్రజల కోరికమేరకు వారి సూచన మేరకు సిసి రోడ్లను, డ్రైన్లను నిర్మించడం జరిగిందన్నారు. కొత్తగా మరికొన్ని రోడ్ల నిర్మాణాలకు, ఇతర అభివృద్ధి పనులకు ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపించడం జరిగిందని త్వరలోనే ఈ పనులకు నిధులు మంజూరు అవుతాయని ఆయన తెలిపారు. టిడ్కో గృహాలకు సంబంధించి అక్కడి ప్రజలు వాడిన నీటిని శుద్ధిచేసి కాలువలోకి వదిలేందుకు నిర్మిస్తున్న ఎస్.టి.పి ట్యాంక్ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని అన్నారు. భీమవరం పట్టణం జిల్లా కేంద్ర కావడంతో నిత్యం జిల్లా నలుమూలల నుండి ప్రజలు, వ్యాపారులు తమ అవసరాల నిమిత్తం పట్టణానికి వస్తున్న నేపథ్యంలో భీమవరం పట్టణాన్ని సుందరంగా తీర్చించడానికి చర్యలు తీసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు.

# మకుటం లేని మహారాజు చంద్రబాబు




బద్వేల్ (ప్రజాపాలన ప్రతినిధి) :పట్టణంలో తెలుగుదేశం పార్టీ జాతీయ నాయకులు నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా మాజీ ఎమ్మెల్యే విజయమ్మ యువ నాయకులు రితీష్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష కొనసాగుతోంది ఈరోజు బి కోడూరు మండల నాయకులు రామచంద్రారెడ్డి సారధ్యంలో దీక్ష కొనసాగిస్తున్నారు ఈ సందర్భంగా యువ నాయకులు రితీష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం కక్షపూరితంగా చంద్రబాబు నాయుడు పై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపి కుటిల రాజకీయాలు నడుపుతున్నారని ధ్వజమెత్తారు అనంతరం పార్టీ కార్యక్రమాలకు సంబంధించిన పోస్టర్ను విడుదల చేసి పార్టీ మ్యానుఫక్టోలో ప్రజల కోసం వారి అభివృద్ధి కోసం అధినాయకులు ఏర్పాటుచేసిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ రమణ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు రామ సుబ్బారెడ్డి గోడి భాస్కర్ రెడ్డి, గోడి రమణారెడ్డి, పెద్దిరెడ్డి కృష్ణారెడ్డి,దుగ్గిరెడ్డి, జయరాం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## చంద్రబాబుకు మద్దతుగా పోస్టుకార్డు ఉద్యమం



నరసాపురం, అక్టోబర్ 6 (ప్రజాపాలన ప్రతినిధి) : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ ప్రజాస్వామ్యాన్ని కాపాడండి, ఆంధ్ర ప్రదేశ్ ను కాపాడండి అనే నినాదంతో నరసాపురం మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు తలపెట్టిన పోస్టు కార్డు ఉద్యమంలో భాగంగా శుక్రవారం మొగల్తూరు మండలం కె.పి. పాలెం సౌత్ గ్రామంలో అందే సత్యనారాయణ ఆధ్వర్యంలో కొబ్బరి వొలుపు సంఘం కార్మికులు మరియు ముత్యాలపల్లి గ్రామంలో టిడిపి నాయకుల ఆధ్వర్యంలో పోస్టు కార్డు ఉద్యమం నిర్వహించారు. ఈ పోస్ట్ కార్డు ఉద్యమంలో తెదెపా నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని రాష్ట్రపతి, రాష్ట్ర గవర్నర్లకు తపాలా ద్వారా పోస్ట్ కార్డులు పంపి తమ నిరసనలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొల్లాటి హరికృష్ణ, కొల్లాటి ధనరాజు, కొల్లాటి పెంటయ్య, సెన్ని సత్యనారాయణ, ఉప్పులూరి సూరిబాబు, కొల్లాటి వెంకటేశ్వరరావు, కొల్లాటి శ్రీను, గంగరాజు, నాగేశ్వరరావు, పొనమండ శివాజీ, తిరుమాని మణికంఠ, నాగేశ్వరరావు, బాబురావు, సంకరపు భుజంగరావు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరపున తక్షణ సాయం అందించిన మాజీ జెడ్పిటిసి



ప్రజా పాలన ,(ఎస్ఆర్ పురం- ప్రతినిధి): ఎస్ఆర్ పురం మండలం విద్యుత్ షాక్ తో మరణించిన సుభద్రమ్మ కుటుంబానికి శుక్రవారం లో ప్రభుత్వ తక్షణ సాయం కింద పదివేల రూపాయలు అందించిన మండల మాజీ జడ్పిటిసి గురువారెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధ్యత కుటుంబాలకు ఆదుకోవడంలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ముందంజలో ఉంటుందని అన్నారు. బాధిత కుటుంబానికి ఎల్లప్పుడూ జగనన్న ప్రభుత్వం అండగా ఉంటుందని మరొకసారి జగనన్న నిరూపించారన్నారు .కష్టాల్లో ఉన్న మా కుటుంబానికి అండగా నిలిచిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి మరియు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి జీవితాంతం రుణపడి ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ అనంతరెడ్డి, వెల్ఫేర్ అసిస్టెంట్ కేశవులు, వాలంటరీలు ,గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## తిరువెంగళపురం ఆరోగ్య సురక్ష కార్యక్రమాలో ఎమ్మెల్యే డాక్టర్ దాసరి సుధా



బద్వేల్(ప్రజాపాలన ప్రతినిధి): ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతులుగా ఉండాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని ఆరోగ్యవంతులుగా కావాలని ఎమ్మెల్యే డాక్టర్ సుధ అన్నారు ఈ సందర్భంగా తిరువెంగళపురంలో ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పల్లె పల్లెల్లో మంచి స్పందన లభిస్తుందని అన్నారు కార్పొరేట్ వైద్యానికి దీటుగా ప్రజలకు వైద్యం అందిస్తున్నారని అక్కడక్కడ గుండె కాలేయ కిడ్నీ సమస్యలను చూడడం జరుగుతుందని అన్నారు వైయస్సార్సీపి జిల్లా ప్రధాన కార్యదర్శి బోడపాటి రామ సుబ్బారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి చేయలేనటువంటి అభివృద్ధి పనులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్నారని అన్నారు జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా అనేక మందికి ప్రజలకు వైద్యం అందిస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో మధుసూదన్ రెడ్డి, మండల కన్వీనర్ మల్లేశ్వర్ రెడ్డి, డాక్టర్ చంద్రసన్ రెడ్డి, కృష్ణ, తదుపరులు పాల్గొన్నారు

## ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ పాఠశాలల్లో 'సెల్ఫీ విత్ టాపర్స్'

### ఉపాధ్యాయులకు ఆదేశాలు జారీ చేసిన ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాశ్

ప్రజాపాలన, విజయవాడ ప్రతినిధి: ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలల కంటే మెరుగ్గా నిర్వహించాలన్న ఆశయం దిశగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం మరో అడుగు ముందుకేసింది. ఫార్మేటివ్ అసెస్మెంట్ పరీక్షలలో టాపర్లుగా నిలిచిన విద్యార్థుల మరింత చైతన్య పరిచేందుకు 'సెల్ఫీ విత్ టాపర్స్' కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తయిన ఫార్మేటివ్ అసెస్మెంట్ -2 పరీక్షల ఫలితాల్లో తరగతి వారీగా టాపర్లుగా నిలిచిన విద్యార్థులతో సెల్ఫీలు తీసుకుని సామాజిక మాధ్యమాల్లో ప్రచురించే కార్యక్రమం చేపట్టాలని రాష్ట్ర పాఠశాల విద్య ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాశ్ ప్రభుత్వ ఉపాధ్యాయులను ఆదేశించారు. సబ్జెక్టు టీచర్లు వెంటనే పరీక్షల మూల్యాంకనం పూర్తి చేసి అక్టోబర్ 7 నుంచి కార్యక్రమాన్ని ప్రారంభించాలన్నారు.జిల్లా కలెక్టర్ మరియు ఇతర జిల్లా ఉన్నతాధికారులు సైతం ఈ కార్యక్రమంలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.సెల్ఫీ విత్ టాపర్స్' ద్వారా విద్యార్థులలో బాగా చదివి మంచి మార్కులు సాధించాలనే పోటీతత్వం పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

## బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ మహిళా చైతన్య రథయాత్ర



గోకవరం ప్రజా పాలన అక్టోబర్ 6 గోకవరం మండలం గంగంపాలెం గ్రామంలో రాష్ట్ర తెదేపా ఉపాధ్యక్షుడు జ్యోతుల నెహ్రూ జిల్లా తేదేపా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ ఆదేశాలతో రాష్ట్ర తెదేపా కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు అతిథిగా హాజరై బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ మహిళల చైతన్య రథయాత్ర కార్యక్రమం నిర్వహించారు.గ్రామంలో మహిళలతో ఇంటింటికీ తిరిగి తెదేపా మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా అప్పలరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన పోవాలంటే చంద్రబాబు రావాలని అన్నారు. తేదపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆడబిడ్డ నిధి కింద నెలకు రూ 1500/ రూ. తల్లికి వందనం కింద చదువుకునే పిల్లలు అందరికి సంవత్సరానికి రూ 15000/రూ , దీపం పథకం కింద సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్ లు, అదే విధంగా జిల్లా పరిధిలో బస్సు ప్రయాణం ఉచితం తదితర సంక్షేమ పథకాలునీ తెదేపా అధికారంలోకి వచ్చిన మొదటి వంద రోజుల్లోనే ప్రవేశపెడుతుంది అని, వచ్చే 2024 ఎన్నికల్లో చంద్రబాబుని ముఖ్యమంత్రిని గా జ్యోతుల నెహ్రూ ను ఎమ్మెల్యేగా చేసుకోవాలనిప్రచారం నిర్వహించారు. తెదేపా నాయకులు సైకో పోవాలి - సైకిల్ రావాలి అని నినాదాలు చేసారు. చంద్రబాబు తొందర్లోనే కడిగిన ముత్యంల జైలు నుండి బయటకు వస్తారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పోలినాటి ధర్మానందకుమారి, నక్కిరెడ్డి సూర్యవతి, గుమ్మల్ల అనంతలక్ష్మి, తిప్పన సత్యవతి, రాపాక లక్ష్మీ, గొల్లవిల్లి శ్రీదేవి,చెక్క మరియ ,, గెద్దడ సత్యవేణి, గొల్లవిల్లి వరలక్ష్మి, చల్లా రాజ్యలక్ష్మి, గుండుపల్లి సుజాత, క్లస్టర్ ఇంచార్జ్ ఉంగరాల రాము. మహిళా మహాశక్తి రథయాత్ర కమిటీ సభ్యులు పాలూరి బోసు బాబు, దాపర్తి సీతారామయ్య, కంచుమర్తి రాఘవ యూనిట్ ఇన్చార్జిలు, బూత్ కమిటీ సభ్యులు, గ్రామ కమిటీ అధ్యక్షులు పాల్గొన్నారు

## ఘనంగా టిడిపి మాజీ లీగల్సేల్ అధ్యక్షుడు రావెళ్ల లక్ష్మీనారాయణ ప్రథమ వర్ధంతి

పల్నాడు జిల్లా .నరసరావుపేట. అక్టోబర్ 6 (ప్రజాపాలన ప్రతినిధి.): పల్నాడు జిల్లా టీడీపీ మాజీ లీగల్ సెల్ అధ్యక్షులు రా వేళ్ళ లక్ష్మీ నారాయణ ప్రధమ వర్ధంతి శుక్రవారం పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ ఆఫీసులో ఘనంగా నిర్వహించి. వారి చిత్ర పటానికి పులా మాలవేసి నివాళులు అర్పించారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి డాక్టర్ సెల్ ఉపాధ్యక్షులు కడియాల వెంకటేశ్వర్లు, ,జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి కె.కిరణ్, జిల్లా టీడీపీ లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ అలీబాష ,నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు చెన్నుపాటి నాగేశ్వరరావు, నరసరావుపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.ఎన్ నాగేశ్వరరావు,సెక్రెటరీఅబ్బూరి కొండలు ,రాష్ట్ర టిడిపి తెలుగు రైతు అధికార ప్రతినిధి గొట్టిపాటి జనార్ధన్, రాష్ట్ర మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి,మన్నం షరీఫ్ రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి,షేక్ రఫీ అంగనివాడి జిల్లా అధ్యక్షురాలు కె.రాధిక , న్యాయవాది రామినేని ప్రసాద్, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొని నివాళులు అర్పించారు.

# ప్రకృతి వ్యవసాయం శ్రేయస్కరం, లాభదాయకం: వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి



చీరాల, అక్టోబర్ 06, ప్రజాపాలన : ప్రకృతి వ్యవసాయం లాభదాయకం, శ్రేయస్కరమని,వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణా రెడ్డి అన్నారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా రిటైర్డ్ ఆర్మీ రైతు వెంకట రమణరావు, పండించిన కొర్ర పంటను, వ్యవసాయ శాఖ ఏడి.ఏఫ్రాయ మ్, అధికారులతో కలిసి, చైర్మన్ రమణారెడ్డి పరిశీలించారు. ఎలాంటి రసాయనాలు వాడకుండా, సేంద్రియ ఎరువులతో మంచి పంటలను పండిస్తున్నారని, ఏడి.ఎఫ్రాయిమ్ అభినందించారు.తొలుత రైతు భరోసా కేంద్రంలో జరిగిన గ్రామస్థాయి సమావేశంలో, రైతు సభలు, పంట నమోదు, రైతులకు ఎరువుల అందుబాటులో ఉన్నాయో లేదో, తదితర అంశాలపై సమీక్షించారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా వైసిపి ప్రభుత్వం చేస్తున్న కృషి, ముఖ్యమంత్రి జగనన్న ఆశయాల కనుగుణంగా, రైతాంగ శ్రేయస్సు కై చీరాల ఎమ్మెల్యే కరణం బలరామ కృష్ణమూర్తి, వైసీపీ చీరాల ఇన్చార్జి కరణం వెంకటేష్ లు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఏవో సుమతి, ఆర్ బి కె అధికారిణి ఏమేలియా, వ్యవసాయ శాఖ ఆర్బికే సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఫిజియోథెరపీ, స్పీచ్ థెరపీ ఉపయోగకరం:డాక్టర్ శ్రవణ్ కుమార్ రెడ్డి

చీరాల, అక్టోబర్ 06, ప్రజాపాలన : సెరెబాల్ పేలసీతో బాధపడే వారికి, ఫిజియోథెరపీ, స్పీచ్ థెరపీ, ఉపయోగకరమని, వారి ఆరోగ్యం



మెరుగుపడటంలో ముఖ్యమైన పాత్ర తల్లిదండ్రులపై ఉందని, శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ పర్మినెంట్ జనరల్ ఫిజీషియన్ డాక్టర్ శ్రావణ్ కుమా ర్ రెడ్డి స్పష్టం చేశారు.వరల్డ్ సరెబాల్ పెరాలసిస్ డే సందర్భంగా,చీరాల విఠల్ నగర్ చైతన్య మనోవికాస కేంద్రంలో, డైరెక్టర్ వెంకన్న బాబు ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో, శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ డాక్టర్ శ్రవణ్ కుమార్ రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ తాడివలస దేవరాజు పాల్గొని, వారికి వైద్య పరీక్షలు చేసి, మందులు అందించి, సలహాలు, సూచనలు తల్లిదండ్రులకి తెలియజేశారు.కార్యక్రమంలో చైతన్య మనో వికాస కేంద్రం ప్రిన్సిపాల్ మాధురి, డైరెక్టర్ కిషోర్, శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ సిబ్బంది శ్రీకాంత్, సూర్య తదితరులు పాల్గొన్నారు.

# నేడు తెదేపా "కాంతితో క్రాంతి" కార్యక్రమం



భీమవరం, అక్టోబర్ 6 (ప్రజాపాలన ప్రతినిధి) :తెదేపా అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టుపై భీమవరం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహారదీక్షలో పలువురు తెదేపా నాయకులు పాల్గొన్నారు. దీక్షా శిబిరం వద్ద పార్టీ రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి మాట్లాడుతూ తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్, భువనేశ్వరిల పిలుపుమేరకు శనివారం రాత్రి 7 గంటలకు ప్రతి ఒక్కరి ఇంటిలో లైట్లను ఆపి బయటకు వచ్చి 5 నిమిషాల పాటు సెల్ ఫోన్ లైట్ లేదా కొవ్వొత్తులు వెలిగించి నిరసన తెలపాలని ప్రయాణంలో ఉన్నవారు వారి యొక్క వాహనముల లైట్లను బ్లింక్ చేస్తూ నిరసన వ్యక్తంచేసి వైసిపి గుడ్డి ప్రభుత్వ కళ్ళు తెరిపించాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వేంద్ర శ్రీనివాస్, పట్టణ టిడిపి అధ్యక్షులు ఇందుకూరి సుబ్రమణ్యరాజు, ప్రధాన కార్యదర్శి గూడూరి సుబ్బారావు, నాయకులు మామిడిశెట్టి ప్రసాదు, చెల్లబోయిన సుబ్బారావు, బొక్కా చంద్రమోహన్, చల్లబోయిన గోవింద్, జంపన ధనరాజ్, పాలా శ్రీరామదాసు, బొక్కా సూరిబాబు, చెల్లబోయిన జయరాజు, నేదునూరి గంగాధర్ తిలక్, నల్లం గంగాధర్, దొంగ వెంకటేశ్వర రావు, లంకి శ్రీనివాస్, షేక్ నసీమా బేగం, మాదాసు కనకదుర్గ, షబీనా, గంధం రాధ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సమస్యలను పరిష్కరించండి: పి డి యస్ ఓ



ఆదోని ప్రజాపాలన ప్రతినిధి :స్థానిక ఆదోని పట్టణంలో గర్ల్స్, మున్సిపల్ పాఠశాలలో పిడిఎస్ఓ బృందం పాఠశాలలను సర్వే చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు శివ ,అశోక్ మహిళా సెల్ కన్వీనర్స్ నికిత ,కృష్ణవేణి మాట్లాడుతూ..... ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకంలో కుళ్ళిన గుడ్లతో ఆహారం పెట్టి కడుపు నింపుతున్న పరిస్థితి ప్రభుత్వ పాఠశాలలో ఉన్నది. కుళ్ళిపోయిన గుడ్లను విద్యార్థులు దుర్వసన ఉన్నాయని చెప్పేసి వాటిని తినకుండా కొంతమంది విద్యార్థులు పాడేస్తున్నారు కావున రాష్ట్ర ప్రభుత్వానికి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల పైన ఇంత చిన్నచూప విద్యార్థులు అనారోగ్యాలకు గురి కావడం ప్రభుత్వానికి అంత ఇష్టమా ఒక్కసారిగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రతి క్లాసుకు సరైన ఉపాధ్యాయులు , మౌలిక సదుపాయాలు లేక అనేక రకాలుగా విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు దీన్ని దృష్టిలో పెట్టుకొని అధికారులు ప్రభుత్వ పాఠశాలలపై దృష్టి పెట్టాల్సిన అవసరం చాలా ఉన్నది అని ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంస్థ అధికారులను మరియు ప్రభుత్వాన్ని కోరడమైనది లేనియెడల పెద్ద ఎత్తున ఉద్యమాలు కూడా చేపడతామని హెచ్చరిస్తున్నాం

# ఆరోగ్య సురక్ష శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



భీమవరం, అక్టోబర్ 6 (ప్రజాపాలన ప్రతినిధి) : జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకుని ఆరోగ్యవంతంగా జీవించాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. స్థానిక సి.హెచ్.బి.ఆర్ఎం పాఠశాలలో శుక్రవారం ఏర్పాటుచేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజల ఆరోగ్య భద్రతకు వేలకోట్ల నిధులను ఖర్చు చేస్తున్నారని ప్రజలు వైద్యపరంగా ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని సదుపాయాలను వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఇంటి ముంగిటకు వైద్యాన్ని తీసుకురావడంతో పాటు డాక్టర్లు, ఆశ వర్కర్లు, వైద్య సిబ్బంది ప్రతిరోజూ ప్రజల ఆరోగ్యం పరిస్థితిని తెలుసుకోవడం జరుగుతుందని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నారని ఈ నేపథ్యంలో ప్రజలు చిన్నపాటి అనారోగ్య సమస్యకు గురైనా అశ్రద్ధ వహించకుండా ప్రభుత్వ వైద్య సేవలను పొందాలని కోరారు. ప్రభుత్వం ఉచితంగా రక్త పరీక్షలు, బీపీ, షుగర్ పరీక్షలు చేయడంతో పాటు రోగి అనారోగ్య పరిస్థితిని బట్టి వైయస్సార్ ఆరోగ్యశ్రీ పథకం అమలులో ఉన్న కార్పొరేట్ ఆసుపత్రులలో వారిని చేర్పించి ఉచితంగా వైద్య సేవలు అందించడం జరుగుతుందని జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలలో ఉచితంగా మందులు కూడా ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా వృద్ధులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, మున్సిపల్ కమిషనర్ ఎం శ్యామల, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ కామన నాగేశ్వరరావు , పట్టణ కన్వీనర్ తోట భోగయ్య, జెసిఎస్ కన్వీనర్లు గాదిరాజు సుబ్రమణ్యరాజు, చెల్లబోయిన సూర్య ప్రకాష్, కోమటి రాంబాబు, కోడె యుగంధర్, ముత్యాల బుజ్జి, బొర్రా వాసు, పిప్పళ్ళ నాని, కొప్పర్తి సత్యనారాయణ తదితర నాయకులు, వైద్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్యులు నిర్లక్ష్యం వైఖరికి నిరసనగా రోడ్డు ఎక్కిన ప్రజలు మద్దతు తెలిపిన తెదేపా నాయకులు



గోకవరం ప్రజా పాలన అక్టోబర్ 6: గోకవరం ప్రభుత్వ వైద్య సిబ్బంది రోగుల పట్ల అవలంబిస్తున్న విధానాలపై హాస్పిటల్ ఎదుట రోడ్లపై బైఠాయించిన గోకవరం గ్రామస్తులు.. వివరాల్లోకి వెళితే.. గోకవరం వెలమ పేటకు చెందిన బచ్చ అక్కమ్మ(55) ఇటీవల కాలంలో కాలు నొప్పితో గోకవరం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం నిమిత్తం హాస్పిటల్ జాయిన్ అవ్వడం జరిగింది . సుమారు 12 రోజుల తర్వాత కూడా కాలి నొప్పి తగ్గకపోవడంతో రాజమహేంద్రవరం ప్రైవేట్ హాస్పిటల్ నందు 8వేల రూ లు ఖర్చుపెట్టి వైద్యం చేయించుకోవడం జరిగింది. అయితే ఇదిలా ఉండగా అక్కమ్మ మొబైల్ నెంబర్ కు ఆరోగ్యశ్రీకి సంబంధించిన మెసేజ్ వచ్చింది. గోకవరం ప్రభుత్వాసుపత్రి లో చేసిన వైద్యం నిమిత్తం మీ ఆరోగ్య శ్రీ లో డబ్బులు కట్ అయినవి తెలుసుకున్న రోగి బంధువులు స్థానిక వైద్య సిబ్బందికి వద్దకు వెళ్లి వివరాలు అడగగా రోగి యొక్క బంధువులతో వైద్య సిబ్బంది బాధ్యతా హరితంగా, నిర్లక్ష్యంగా మాట్లాడడంతో రోగి బంధువులు ఎంతో ఆవేదనకు గురైనారు. విషయం తెలుసుకున్న గోకవరం మండల తేదేపా నాయకులు రోగి బంధువులతో కలిసి హాస్పిటల్ ఎదురుగా ఉన్న మెయిన్ రోడ్డుపై బైఠాయించి ఆందోళన వ్యక్తం చేశారు. సుమారు రెండు గంటల పాటు ట్రాఫిక్ కు నిలిచిపోయింది. ట్రాఫిక్ కు అంతరాయం కలగడంతో స్థానిక ఎస్సై శివ నాగబాబు రంగంలోకి దిగి పరిస్థితిని అదుపులోకి తీసుకున్నారు . ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి పాలూరి బోసు బాబు, గోకవరం సర్పంచ్ కొమరం శ్రావణి, రాష్ట్ర ఎస్సి సెల్ సెక్రెటరీ గునుపే భరత్, పోసిన ప్రసాద్, మండల రైతు అధ్యక్షులు చింతల రామకృష్ణ, గళ్ళ కృష్ణ, మాజీ ఎంపిటిసి పులపర్తి బుజ్జి, మండిగ బాలాజీ, మండిగ గంగాధర్,గబ్బల ప్రసాద్,గునిపే భీమరాజు, చోడిశెట్టి గోపీనాథ్ గుప్తా,చీకట్ల రాజు, తేగల దేవరాజు, జక్కల చిన్ని,కొల్లపు చంటి, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# దోమల నివారణకు ఫాగింగ్



ఏర్పేడు ప్రజాపాలన న్యూస్. ఏర్పేడు మండల కేంద్రమైన ఏర్పేడు గ్రామపంచాయతీలో దోమల బెడద నుండి గ్రామ ప్రజలను వివిధ రకాల రోగాల నుంచి కాపాడుటకు ముఖ్యంగా డెంగ్యూ వ్యాధి నుంచి ప్రజల సంరక్షణకు ఏర్పేడు మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు నల్లపాలెం. శివయ్య శుక్రవారం రోజు పంచాయితీ మొత్తం పారిశుద్ధ్య కార్మికుల దగ్గర మొలతిన్ స్ప్రే చేయించి ప్రజలను డెంగ్యూ వ్యాధి నుంచి రక్షణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి సుబ్రహ్మణ్యం, దట్టం బాల వాలంటీర్లు, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

# చంద్రబాబు పేరు చెబితే వైసీపీకి వెన్నులో వణుకు



పల్నాడు జిల్లా .నరసరావుపేట. అక్టోబర్ 6.(ప్రజాపాలన ప్రతినిధి): రాష్ట్రంలో రాక్షస రాజ్యం పోవాలి...బాబు రాజ్యం రావాలంటూ నరసరావుపేట పట్టణంలో స్థానిక 07,08 వార్డులు ఇస్లాంపేట నందు బాబుతో నేను కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా??చదలవాడ అరవింద బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా డా.చదలవాడ మాట్లాడుతూ టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు పేరు చెబితే వైసీపీ ప్రభుత్వానికి వెన్నులో వణుకు పుడుతొందన్నారు.ఒక్క అవకాశం అంటూ ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన జగన్ అభివృద్ధిని మరచి అరాచకాలు చేస్తున్నారన్నారు.అవినీతిని ప్రశ్నించిన వారి పై నియంతలా కేసులు బనాయిస్తున్నారని,ఎలాంటి ఆధారాలు లేకున్నా చంద్రబాబును అరెస్టు చేసి రిమాండుకు పంపారని మండిపడ్డారు.సుప్రీంకోర్టు ఇచ్చిన ఊరట తీర్పు చూస్తుంటే దేశంలో న్యాయం బతికే ఉందని,చంద్రబాబు పై బనాయించిన అన్ని కేసులు వీగిపోతాయాని అభిప్రాయపడ్డారు.రానున్న ఎన్నికల్లో వైసీపీ తుడిచిపెట్టుకుపోవడం ఖాయమన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మీరావలి,వాసిరెడ్డి రవీంద్ర,బడే బాబు, బుడే,షరీఫ్, మస్తాన్, మబుబాషా, నాగూర్,దరియవాలి, సైదవాలి,ఖలీల్,షేక్ రఫీ,సుభాని,మతంగి బంగారం,పెరికాల రాయప్ప,మదీనా రసూల్,మదీనా ఖాజా,మన్నన్ షరీఫ్,మదీనా మస్తాన్బి,షేక్ కరీముల్లా,మీరవాలి,కోవూరి బాబు,మాబు,కంద్రతి సంబయ్య,ఖాసీం పీరా,గుగ్గుమ్,సయ్యద్ బాషా,సుభాని,బాషా, మహ్మద్,ఇమ్రాన్,ఉమ్మర్, ఏ విఆర్,సుభాని, బస్వేశ్వరరావు,వీరయ్య, నరసింహారావు,జాన్ సైదా,సైదమ్మా,రంగమ్మ మరియు వార్డ్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పవిత్ర రెడ్డి బియ్యపు



ప్రజాపాలన న్యూస్ శ్రీకాళహస్తి: తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి మండలం లో నీ చల్లపాలెం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో వైద్యులతో కలిసి ప్రజలకు ఎటువంటి సేవలు అందజేస్తున్నారో వైద్యులను అడిగి తెలుసుకున్నారు. పవిత్ర రెడ్డి మాట్లాడుతూ..కుటుంబాలకు ఉత్తమమైన ఆరోగ్య సంరక్షణ సేవలను అందించడం ద్వారా ప్రతీ పేదవాడికి వైద్యం అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారని,జగనన్న చేపడుతున్న సురక్ష పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గతం కి ఇప్పటికీ ఒకటే తేడా మీరు గమనించాలి గతంలో జన్మభూమి కమిటీ ద్వారా పచ్చ చొక్కా వేసుకున్న వారికి పథకాలు అందేటివి, ఇప్పుడు మన ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలను అందజేస్తున్నారు. ఇంతే కాకుండా మా నాన్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూధన్ రెడ్డి ముస్లిం సోదరీమణులకు మేనమామ సాంగంగా బీరువా మంచం, నిరుపేదలు ఎవరైనా చనిపోతే వారికి తక్షణ సహాయంగా పదివేల రూపాయలు అందజేస్తున్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ మొత్తం మా కుటుంబ సభ్యులుగా భావించి మేం పని చేస్తున్నాము. అందరు లాగా ఓట్లు వేయించుకొని మేము హైదరాబాద్లో, బెంగళూరులో వెళ్లి కూర్చోలేదు. మా నాన్న బియ్యపు మధుసూదన్ రెడ్డి గెలిచినప్పటి నుంచి శ్రీకాళహస్తిలోని ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు.మీకు ఎవరికి ఏలాంటి సహాయం కావాలన తప్పక చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు వయ్యాల కృష్ణారెడ్డి,ఎంపిపి చంగల్ రాయులు,ఎంపీటీసీలు హారి రెడ్డి,మధుమోహన రెడ్డి,బోర్డ్ మెంబర్ గోపి గౌడ్, మండల మహిళా కన్వీనర్ రాజ్యలక్ష్మి, భాను ప్రకాష్, మురళి బాబు, మునిరాజ్, రామచంద్రయ్య, సునీత,వెంకట్ రెడ్డి,పద్మనాభం,యలప్ప రెడ్డి,చంద్రబాబు, అంకయ్య, సుధాకర్ రెడ్డి,పోలయ్య,ఏ.ఎన్. ఎం లు,డాక్టర్లు,సచివాలయం అధికారులు వైఎస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్సీపి వర్క్ఫ బోర్డ్ డైరెక్టర్గా ఉమర్




(ప్రజాపాలన ప్రతినిధి) కడప జిల్లా బద్వేల్ పట్టణానికి చెందిన ఉమర్ ను వైయస్సార్సీపి వర్క్ఫ బోర్డ్ డైరెక్టర్ గా ఎంపిక చేసినందుకు పోరుమామిళ్ల పట్టణంలోని వైయస్సార్ సిపి పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ రమణారెడ్డిని కలిసి ముస్లిం మైనారిటీ నాయకులు సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా వైయస్సార్సీపి వక్ఫ్ బోర్డ్ డైరెక్టర్ ఉమర్ మాట్లాడుతూ మున్సిపాలిటీ చైర్మన్ వా కమల రాజగోపాల్ రెడ్డి ఆశీస్సులతో ఏపీ టూరిజం డైరెక్టర్ అల్లా ప్రకాష్ గారి సహకారంతో ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి ఈ పదవికి ఎంపిక చేసినందుకు వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు వైఎస్సార్సీపీ పార్టీ బద్వేల్ నియోజకవర్గం లో ముస్లిం మైనారిటీలకు అనేక పదవులు ఇచ్చి ప్రజలను అభివృద్ధి వైపు నడిపిస్తున్నందుకు పార్టీకి పార్టీ నాయకులకు రుణపడి ఉంటామని రాబోవు ఎన్నికలలో పార్టీ విజయానికి కృషి చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏపీ టూరిజం డైరెక్టర్ అల్లా బకాష్ మాస్ కమిటీ డైరెక్టర్ సరిటాల మౌలాలి మరియు ముస్లిం మైనారిటీ నాయకులు పాల్గొన్నారు




జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

సంపాదకీయం

శనివారం 07,అక్టోబరు 2023

# అరెస్ట్ తర్వాత వైసీపీకి అంతా రివర్సే!

రాజకీయాల్లో నేతలు ఒకటి తలిస్తే పరిణామాలు మరోరకంగా ఉంటాయన్నదానికి టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టు తర్వాత చోటు చేసుకున్న ఘటనలే నిదర్శనంగా ఉన్నాయి. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తమ మిత్ర పార్టీ బీజేపీకి హఠాత్తుగా ఏపీలో ఎటూ తేల్చుకోలేని పరిస్థితిని కల్పించారు. చంద్రబాబు నాయుడి అరెస్టు తర్వాత ప్రతిఘటనలు నిరసనలు రాష్ట్రంలోనే కాకుండా ఇతర రాష్ట్రాలతో పాటు విదేశాల్లో కూడా అనూహ్యంగా సంభవించాయి. ఏపీలో తుపాకి నీడలో కూడా మహిళలు వీధుల్లోనికి వస్తున్నారు. చంద్రబాబు నాయుడికి రాజకీయ అనుబంధం లేని బెంగళూరులో కూడా నిరసన ప్రదర్శనలు జరిగాయి. చంద్రబాబు నాయుడు ఈ వయస్సులో జైలు జీవితం గడపవలసి వచ్చినదనే గాని, రాష్ట్రంలోనే గాక దేశ విదేశాల్లో ఆయనకున్న అభిమానం, పరపతి ఎలాంటివో శత్రువులను కూడా ఆశ్చర్యపరిచాయి. చంద్రబాబు నాయుడు అరెస్టుతో వైసీపీ తన వికృత స్వభాన్ని ప్రపంచానికి బహిర్గతం చేసింది. అదే సమయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఏదైతే జరగకుండా శత విధాలుగా ప్రయత్నాలు చేశారో ఆ టీడీపీ – జనసేన పార్టీల ఎన్నికల పొత్తు గురించి చంద్రబాబు నాయుడు అరెస్టు అయిన రెండవ రోజే పవన్ కళ్యాణ్ ప్రకటన చేశారు. ఈ ప్రకటనతో అటు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఇటు బీజేపీ జాతీయ పెద్దలకు ఊహించని విధంగా సంకేతాలు ఇచ్చారు. గత రెండేళ్లుగా బీజేపీ నుంచి రోడ్ మాప్ కోసం ఎదురు చూస్తుండిన పవన్ కళ్యాణ్ తనే బీజేపీ పెద్దలకు రోడ్ మాప్ ఇచ్చారు. రాష్ట్ర బీజేపీ నాయకులు మొన్నటి వరకు జనసేనతో పొత్తు గురించి మాట్లాడేవారు. ఇప్పుడు వారి గొంతుకలు జీర పోయాయి. టీడీపీ – జనసేనలతో పొత్తు పెట్టుకోకపోతే చెల్లని ఓట్ల కన్నా తక్కువగా ఓట్లు దక్కి పరువు పోతుందని రాష్ట్ర బీజేపీ నాయకత్వం మథనపడుతున్నది. చంద్రబాబు నాయుడు – పవన్ కళ్యాణ్ ఏం ఆలోచిస్తున్నారో గానీ, బీజేపీతో పొత్తులేకపోయినా వచ్చే ఎన్నికల్లో ఇంత కన్నా గడ్డు పరిస్థితి ఎదురు కాదని ఎక్కువ మంది భావనగా ఉంది. ఇదే జరిగితే వైసీపీ, బీజేపీ తప్ప రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీలు, వివిధ భావజాలాలు గల ప్రజా సంఘాల నేతలు ఒక తాటి పైకి వచ్చే అవకాశం ఉంది. డెబ్భై నాలుగేళ్ళ వయస్సులో చంద్రబాబు నాయుడు రాజమండ్రి జైలులో ఉండాల్సి రావటం టీడీపీ శ్రేణులతో పాటు అభిమానులకు తీవ్ర ఆవేదన కలిగించవచ్చు గాని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీసుకున్న క్రూరమైన చర్య రాష్ట్ర రాజకీయ పరిణామాలను త్వరితపర్చింది. ప్రతి రాజకీయ పార్టీకీ ఓటు బ్యాంకు వుంటుంది. ఇది రెండు రకాలు. ఒకటి ఆ పార్టీ ఇచ్చే పిలుపునకు వీధుల్లోనికి వచ్చేవారు. రెండవ వర్గం నిద్రాణమైన ఓటర్లు. వీరు ఓట్లు మాత్రమే వేస్తారు. నేడు క్షేత్రస్థాయి పరిస్థితులు అధ్యయనంచేస్తే చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసన తెలపడానికి నిద్రాణమైన ఓటర్లు కూడా వీధుల్లోనికి వస్తున్నారు. గ్రామాల్లో రచ్చబండల వద్ద చర్చలు జరుగుతున్నాయి. తుపాకి నీడ లేకపోతే ఈ పరిస్థితి ఇంకా ప్రస్ఫుటమయ్యేది. తెలుగుదేశం పార్టీ ఇంతకు ముందు ప్రతిపక్షంలో ఉన్నా ఇలాంటి నిర్బంధ కాండ అనుభవించలేదు. వైసీపీ ప్రభుత్వ పాశవిక చర్యలతో ఉదాసీనంగా ఉండిన కేడరు కూడా నేడు రాటు దేలి వీధుల్లోనికి వస్తోంది. ఇక తటస్థ ఓటర్లు, వీరిలో కూడా ప్రధానంగా మహిళలు ఎక్కువమంది, ఈ వయస్సులో చంద్రబాబు నాయుడిని అరెస్టు చేయడంపై మథన పడుతున్నారు. మున్ముందు నేడు ప్రచారం జరుగుతున్నట్లు లోకేష్, భువనేశ్వరి, బ్రాహ్మణిలను కూడా బోను ఎక్కిస్తే ముఖ్యమంత్రి తనకు తాను ఆత్మ హననం చేసుకొన్నట్లే. ఏ రాజకీయ పార్టీకి చెందని పలువురు డాక్టర్లు, రచయితలు, అధ్యాపకుల నుంచి ఒక ప్రశ్న వస్తోంది. ఒకవేళ చంద్రబాబు నాయుడు తన హయాంలో ఏవైనా అక్రమాలకు పాల్పడి ఉంటే నాలుగేళ్ల కాలంలో ఎందుకు కేసులు నమోదు చేయలేదు? ఎన్నికలు ఆరు నెలలు వుండగా ఇప్పుడు ఈ అరెస్టు చర్య రానున్న ఎన్నికల్లో గెలుపొందలేమనే భయం నుంచే పుట్టిందని అంతా భావిస్తున్నారు. ఎంకి పెళ్లి సుబ్బి చావుకు వచ్చినట్లు తెలంగాణలో చంద్రబాబు నాయుడు అరెస్టు ప్రభావం తీవ్రంగా ఉండబోతోంది. అందరి కన్నా ముందు బీజేపీ బలి పశువు కానున్నది. గ్రేటర్ హైదరాబాద్ నిజామాబాద్ ఖమ్మం జిల్లాల్లో బీజేపీతో పాటు బీఆర్ఎస్ పార్టీల తల రాతలను ఆంధ్రప్రదేశ్ మూలాలు గల ఓటర్లు ఎక్కువమంది తిరగ రాసే అవకాశం ఉంది. తెలంగాణలో బీజేపీ నేటికే దుకాణం కట్టేసే పరిస్థితిలో ఉంది. గుడ్డి కన్ను మూసినా తెరచినా ఒకటే అన్నట్టు ఆ పార్టీ పరిస్థితి తయారైంది. ఏతావాతా జరిగిందేమంటే– ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన ప్రజాస్వామ్య వ్యతిరేక పాశవిక చర్యలతో చంద్రబాబు నాయుడును కొన్నాళ్లు జైలు పాలుచేసినా అదే సమయంలో రాష్ట్రంలో ప్రతిపక్షాలు మైత్రి త్వరితపడునట్లు చేశారు. అంతేగాక, వెంటనే ఎన్నికలు జరుగనున్న తెలంగాణ ఎన్నికలపై తీవ్ర ప్రభావం కలిగేలా చేశారు.

# చిన్న పరిశ్రమలను చిదిమేస్తున్నారు...

ఆర్‌బిఐ మాజీ గవర్నర్ రఘురాం రంగరాజన్ వివరించిన ప్రకారం దేశంలో బడా బాబులు చెల్లించాల్సిన మొత్తం 28 లక్షల కోట్ల రూపాయలు మొండి బకాయిలుగా మిగిలి పోయాయని చెప్పారు. వీరేగాక రూ. 5 వేల కోట్లు, అంతకన్నా తక్కువ బకాయిలు ఉన్నవాళ్లు అనేక మంది ఉన్నారు. ప్రజా ధనంతో లావాదేవీలు జరిపే ఈ బ్యాంకులు బడా పారిశ్రామికవేత్తలు, రాజకీయ నాయకులతో బంధం ఉన్న వారికి ఇన్ని లక్షల కోట్ల రూపాయలు ఎలా ఇస్తున్నారు? వాటిని వసూళ్ళు చేయలేక, కనీసం వారిని ప్రశ్నించటం కూడా చేతకాక ప్రజాధనాన్ని ప్రభుత్వం ఎలా మాఫీ చేస్తున్నది? సామాన్యుల విషయంలో బ్యాంకులు ప్రవర్తించే తీరు ఇలానే ఉంటుందా? రైతులు, కిరాణా వ్యాపారస్తులు, చిన్న పారిశ్రామికవేత్తలు తాము చెల్లించాల్సిన వాయిదాలు (కిస్తీలు) సక్రమంగా లేకపోతే విరుచుకుపడే బ్యాంకులు బడాబాబుల పారుబకాయిల విషయంలో ఎందుకు నోరు మెదపలేక పోతున్నాయి ?

ప్రతి రోజూ కనీసం పది నుంచి ఇరవై వరకు చిన్న, మధ్య తరహా పరిశ్రమలను (ఎన్ఎంఇ) మూసివేస్తున్నట్టు లేదా వేలం వేస్తున్న ప్రకటనలు హిందూ పత్రికలో కనిపిస్తాయి. ఒక్క హిందూ దినపత్రిక దక్షిణ భారత ఎడిషన్‌లో నెలకు వెయ్యికి పైగా పరిశ్రమలకు ఉరితాడు వేస్తున్నట్టు బ్యాంకుల ప్రకటనలు కనిపిస్తాయి. మొత్తం ఆంగ్ల పత్రికలలో ప్రకటనలు లెక్కిస్తే ఈ సంఖ్య 2000కి తక్కువేమీ కాదు.

కానీ నరేంద్ర మోడీ ప్రభుత్వం సూక్ష్మ, మధ్య తరగతి పరిశ్రమల (ఎన్ఎంఇ)కు తాము అందిస్తున్న సహకారం చాలా ఉందని, బాలీవుడ్ స్టార్ అమితాబ్ బచ్చన్ ఫోటోతో పూర్తి పేజీ ప్రకటనలతో అప్పుడప్పుడు దేశంలోని అన్ని భాషలలో గొప్పగా చెబుతుంటుంది. సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమలు (ఎన్ఎంఇ) తమ సమస్యలు పరిష్కరించుకునేందుకు గొప్ప అవకాశం అంబుడ్స్‌మెన్ (మధ్యవర్తి) ఈ తరహా విధానమని, తక్షణ పరిష్కారానికి వినియోగించుకోవాలని రిజర్వు బ్యాంకు తరపున ప్రకటనలలో సారాంశంగా ఉంటుంది. పై ప్రకటనలలో వాగాడంబరం తప్ప చిన్న పరిశ్రమలు నెలకొల్పే వారికి ప్రోత్సాహకాలు ఏమీ లేవని తేలుతున్నది. నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చాక ఓ లెక్క ప్రకారం 60 లక్షల చిన్న, మధ్య తరహా పరిశ్రమలు మూతకు గురైనట్టు సమాచారం. పెద్ద నోట్ల రద్దు, కోవిడ్ కారణంగా ఈ సంఖ్య తీవ్రంగా పెరిగింది. కేంద్రంలో ఎవరు అధికారంలో ఉన్నా వీరికి ఒరిగింది ఏమీ లేదు. స్వయంకృషితో పది మందికి ఉపాధి కల్పించేందుకు ముందుకు వచ్చి పరిశ్రమలు స్థాపిస్తున్న వారికి ప్రోత్సాహం కరువవుతున్నది.

ముఖ్యంగా బ్యాంకులు పెట్టిన నిబంధనలు సామాన్యులు ఎవరూ తట్టుకుని పరిశ్రమలు కొనసాగించేలా లేవు. సాధారణమైన పరిశ్రమల పరిస్థితి ఇలా ఉండగా కార్పొరేట్ కంపెనీలకు అధిపతులుగా ఉన్న అదానీ, అంబానీ లాంటి వారికి లక్షల కోట్ల రూపాయల రుణాలను ఉత్తి పుణ్యంగా రద్దు చేస్తున్నారు. 2018లో 'ఇక్రా' అనే ఏజన్సీ తయారు చేసిన గణాంకాల ప్రకారం 70 ఖాతాలకు చెందిన రూ. 3.80 లక్షల కోట్లు ఎన్‌పిఏలుగా (నిరర్ధక ఆస్తులు) మారిపోయాయని ఇందులో ప్రధానంగా విద్యుత్, ఇంజనీరింగ్, కన్‌స్ట్రక్షన్, టెలికాం రంగాలకు చెందినవని పేర్కొన్నారు. ఈ 70 ఖాతాలలో 34 ఖాతాలు ఎలక్ట్రిసిటీ రంగానికి చెందినవని ఆ నివేదికలో ఉంది.



బ్యాంకులు తాము ఇచ్చిన రుణాలను ఆస్తులుగా పరిగణిస్తాయి. ఈ చెల్లింపులు కొంతకాలం ఆగిపోతే వాటిని నాన్ పెర్ఫామింగ్ అసెట్స్‌గా (నిరర్థక ఆస్తులు) పేర్కొంటారు. భారత్‌లో ఉన్న నిబంధనల ప్రకారం రుణ చెల్లింపులు 90 రోజులపాటు పూర్తిగా కానీ, పాక్షికంగా గానీ జరవకపోతే ఆ రుణాలను ఎన్‌పిఏలుగా పరిగణిస్తారు.

మోడీ అధికారంలోకి వచ్చిన 2013–14 నుంచి 2022 డిసెంబర్ నాటికి ప్రభుత్వ, ప్రయివేటు విదేశీ బ్యాంకులకు రూ. 12,09,606 కోట్ల నష్టం వాటిల్లిందని గణాంకాలు చెబుతున్నాయి. రుణాల ఎగవేతదారులకు మోడీ పాలన స్వర్గధామంలా తయారైంది. స్వతంత్ర భారత చరిత్రలో బ్యాంకులకు ఇంత పెద్ద మొత్తంలో నష్టం వాటిల్లిన దాఖలాలు లేవు. నష్టాల తీవ్రతను తగ్గించి చూపటానికి బ్యాంకుల విలీనం నాటకం ప్రారంభించారు. మోడీ హయాంలో బ్యాంకులకు బకాయిలు రూ. 67.66 లక్షల కోట్లకు చేరాయి. వీటిలో ప్రభుత్వరంగ బ్యాంకులవి రూ. 54.33 లక్షల కోట్లు, మిగిలినవి ప్రయివేటు, విదేశీ బ్యాంకులవి. వీటిలో ఇప్పటికే రూ. 12.10 లక్షల కోట్లను మొండి బకాయిలుగా ప్రకటించి రద్దు చేశారు. మోడీ అధికారంలోకి వచ్చాక గత తొమ్మిదేళ్లలో రూ. 13.50 లక్షల కోట్ల రుణాలను రద్దు చేశారు. 2022–23 ఆర్థిక సంవత్సరంలో రూ. 2.09 లక్షల కోట్ల రుణాలను రద్దు చేశారు.

గత ఐదేళ్లలో బ్యాంకులు మాఫీ చేసిన రుణాల మొత్తం రూ. 10.57 లక్షల కోట్లకు చేరిందని సమాచార హక్కు చట్టం కింద అడిగిన ప్రశ్నకు ఆర్‌బిఐ సమాధానం చెప్పింది. గత పదేళ్లలో బ్యాంకులు రద్దు చేసిన మొండి బకాయిలు మొత్తం అక్షరాల రూ. 15.5 లక్షల కోట్లు, గత మూడేళ్లలో బ్యాంకులకు బడాబాబులు ఎగవేసిన రుణాలు రూ. 10.32 లక్షల కోట్లు. ఆర్‌బిఐ సమాచారం ప్రకారం గడిచిన మూడేళ్లలో ప్రభుత్వ రంగ బ్యాంకులు రూ. 3,66,380 కోట్ల రూపాయలను అంటే 62.45 శాతం రుణాలను రద్దు చేశాయి. ఉద్దేశ్యపూర్వకంగా ఎగవేసిన వారి రుణాలను రద్దు చేస్తున్నారు. అయితే బాగుపడదామని, సమాజానికి ఏదో చేద్దామని ముందుకు వచ్చిన చిన్న, మధ్య తరహా పరిశ్రమల వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారు.

ప్రభుత్వ రంగ బ్యాంకులకు వచ్చిన రూ. 14,91,177 కోట్ల లాభాలను కేంద్ర ప్రభుత్వ ఒత్తిడితో కార్పొరేట్ కంపెనీలు కట్టాల్సిన మొండి బకాయిల స్థానంలోకి బ్యాంకులు తరలించాయి. నీరవ్ మోడీ, మెహుల్ చోక్సీ, నిశాంత్ మోడీ, అమి మోడీ వంటి బడా గుజరాతీ పారిశ్రామికవేత్తలు పంజాబ్ నేషనల్ బ్యాంక్, దాని అనుబంధ సంస్థల నుంచి రూ. 11,400 కోట్లు దోచుకున్నా ఎవరూ నోరు మెదపటం లేదు. వీరందరూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి సన్నిహితులే.

ప్రధానికి అతి సన్నిహితుడైన జతిన్ మెహతా 2014 లోనే కుటుంబంతో కలసి దేశం విడిచి పరారయ్యాడు. మెహతా యాజమాన్యం లోని విన్‌సన్ డైమండ్స్ సంస్థ బ్యాంకులకు రూ. 7 వేల కోట్లు ఎగవేసింది. గుజరాత్‌కు చెందిన ఫార్మా కంపెనీ స్టెర్లింగ్ బయోటెక్ లిమిటెడ్ సైతం రూ. 8100 కోట్లు ఎగనామం పెట్టింది. వీరందరూ మోడీతో తమకున్న సాన్నిహిత్యాన్ని ఉపయోగించుకుని బ్యాంకులకు టోకరా వేశారు. రిషి కమలేష్ యాజమాన్యంలోని ఎ.బి.జి షిప్ యార్డ్ లిమిటెడ్, దాని అనుబంధ సంస్థ బ్యాంకుల నుంచి రూ. 22,842 కోట్లు కొల్లగొట్టాయి. ఇలాంటి వ్యక్తులు సంస్థలు ఈ తొమ్మిదేళ్లలో అనేకం.

ఆర్‌బిఐ మాజీ గవర్నర్ రఘురాం రంగరాజన్ వివరించిన ప్రకారం దేశంలో బడా బాబులు చెల్లించాల్సిన మొత్తం 28 లక్షల కోట్ల రూపాయలు మొండి బకాయిలుగా మిగిలి పోయాయని చెప్పారు. ఇందులో పేరుగాంచిన వారు ఇలా (పట్టిక) ఉన్నారు.

వీరేగాక రూ. 5 వేల కోట్లు, అంతకన్నా తక్కువ బకాయిలు ఉన్నవాళ్లు అనేక మంది ఉన్నారు. వీరంతా సొంత విమానాలతో దేశంలో దర్జాగా జీవిస్తున్నారు. ప్రజాధనంతో లావాదేవీలు జరిపే ఈ బ్యాంకులు బడా పారిశ్రామికవేత్తలు, రాజకీయ నాయకులతో బంధం ఉన్న వారికి ఇన్ని లక్షల కోట్ల రూపాయలు ఎలా ఇస్తున్నారు? వాటిని వసూళ్ళు చేయలేక, కనీసం వారిని ప్రశ్నించటం కూడా చేతకాక ప్రజాధనాన్ని ప్రభుత్వం ఎలా మాఫీ చేస్తున్నది? సామాన్యుల విషయంలో బ్యాంకులు ప్రవర్తించే తీరు ఇలానే ఉంటుందా? ముమ్మాటికి కాదు! చంద్రయాన్ లాంచ్ పాడ్ ఇంజనీరు క్రెడిట్ కార్డు ద్వారా తీసుకున్న రుణం చెల్లించటానికి జీతం లేక ఉద్యోగం వదలి 'ఇడ్లీ'లు అమ్మి రుణం తీరుస్తున్నారు. రైతులు, కిరాణా వ్యాపారస్తులు, చిన్న పారిశ్రామికవేత్తలు తాము చెల్లించాల్సిన వాయిదాలు (కిస్తీలు) సక్రమంగా లేకపోతే విరుచుకుపడే బ్యాంకులు బడాబాబుల పారుబకాయిల విషయంలో ఎందుకు నోరు మెదపలేకపోతున్నాయి? ఇదంతా నాణానికి ఒకవైపు. మరోవైపు ఎలా ఉందో చూద్దాం.

ఏదో ఉద్ధరిద్దామని చిన్నా, చితకా పరిశ్రమలు పెట్టి చేతులు కాల్చుకుని ఆ సంక్షోభ చట్రం నుంచి బయటపడలేక అల్లాడిపోతున్న జీవితాలు లక్షల సంఖ్యలో ఉన్నాయి. భర్త తీసుకున్న రుణం భర్త కాలం అయిన తర్వాత భార్య చెల్లించలేకపోతే బ్యాంకులు పెడుతున్న ఇబ్బందులు, తాతముత్తాతలు తీసుకున్న రుణానికి మనవళ్లు, వారి ముని మనవళ్లు కోర్టుల చుట్టూ తిరుగుతూ మానసిక క్షోభకు గురవుతున్న ఘటనలు కోకొల్లలు. 'కాఫీ డే'కి అంతర్జాతీయ ప్రతిష్టను ఆర్జించి పెట్టిన వి.జి సిద్దార్ధ హెగ్డే తన బలవన్మరణానికి కారణం తీవ్రమైన ఒత్తిడి, బ్యూరోక్రసీ వేధింపులే కారణమని లేఖ రాసినా, ఇప్పటివరకూ ఎలాంటి చర్యలు లేవు.

తిరుపతికి చెందిన ఒ.వి.రమణ అనే మధ్యతరహా పారిశ్రామికవేత్త ఫ్యాక్టరీని, ఎంతో ప్రేమతో కట్టుకున్న ఇంటిని, ఆస్తులను పోగొట్టుకుని బ్యాంకులపై చేస్తున్న పోరాటం ఎంతో ఆశ్చర్యాన్ని, ఆసక్తిని కలిగిస్తుంది. 2019లో మోడీ ప్రకటించిన ఎన్‌సిఎల్‌టి పథకం కూడా అందులో భాగమేనని, అంబుడ్స్‌మెన్ పథకం (అమితాబ్ ప్రకటన) వట్టి బూటకమని ఏ ఒక్కరి సమస్యను పరిష్కరించలేదని ఆయన అంటున్నారు. 2016వ సంవత్సరం నుంచి నేటి వరకూ అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నానని, చెయ్యని నేరానికి బ్యాంకులు సామాన్యుల పట్ల వ్యవహరిస్తున్న తీరుకు తాను నిదర్శనమని తనలాంటి వాళ్లు రోజుకు కనీసం వెయ్యి మంది ఇబ్బందులకు గురవుతున్నారని, వీరి సమస్యలను పాలకులు పట్టించుకోవటం లేదని విమర్శిస్తున్నారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా అందరిలా తాను ఉండకూడదని, గతంలో ఎన్నడూ లేని విధంగా బ్యాంక్ అధికారుల తీరును నిశితంగా కోర్టులకు వివరించానని, వారిపై ఎదురు కేసులు పెట్టానని ప్రస్తుతం బ్యాంకు యాజమాన్యంపై ఎఫ్ఐఆర్ అయిందని, ఇది దేశ చరిత్రలో మొదటి కేసుగా ఆయన అభివర్ణించారు. బాధితుల ప్రాథమిక హక్కుల ఉల్లంఘనకు బ్యాంకులు పాల్పడ్డాయని, తన లాంటి వాళ్లపై సాగుతున్న బ్యాంకుల దాష్టీకాలపై న్యాయం జరిగేంత వరకు తన పోరు సాగుతుందని ఒ.వి.రమణ అంటున్నారు. ఇదీ మోడీ ప్రభుత్వ ద్వంద్వ వైఖరి.

# తిరిగి నిప్పుల్లోకి!

దశాబ్దాలుగా అఫ్ఘానిస్థాన్‌నుంచి వలసవచ్చినవారికి ఆశ్రయం ఇచ్చిన పాకిస్థాన్ ఇప్పుడు వారి ఉనికి తనకు ప్రమాదమని అనుకుంటోంది. పాకిస్థాన్ భూభాగంమీద జరుగుతున్న ఉగ్రవాదదాడుల్లో అఫ్ఘాన్‌వలసదారుల ప్రమేయం, సహకారం ఉందని నమ్ముతున్నందున, తమదేశంలో అక్రమంగా ఉంటున్న అఫ్ఘాన్‌వాసులంతా నవంబరు ఒకటిలోగా వెనక్కుపోవాలని, లేదంటే బలవంతంగా వెనక్కుపంపించాల్సి వస్తుందని పాకిస్థాన్ హెచ్చరించింది. గడువులోగా వెళ్ళనివారు శిక్షలకు గురికావాల్సివస్తుందని, వారి ఆస్తిపాస్తులు స్వాధీనం చేసుకుంటామని, అనధికారికంగా ఉంటున్నవారిని గుర్తించి వేటాడేందుకు సమస్త వ్యవస్థలు రంగంలోకి దిగుతాయని, వారి ఆచూకీ తెలియచెప్పే పాకిస్థాన్ పౌరులకు నగదుపురస్కారాలు ఇస్తామని కూడా పాకిస్థాన్ ప్రభుత్వం ప్రకటించింది. అఫ్ఘానిస్థాన్‌లోని తాలిబాన్ ప్రభుత్వం దీనిపై తీవ్రంగా స్పందించింది. అఫ్ఘాన్ శరణార్థుల విషయంలో పాకిస్థాన్ ప్రవర్తన ఆమోదయోగ్యమైనది కాదని, తమకుతాముగా నిష్క్రమించేవరకూ పాకిస్థాన్ వారిని భరించాల్సిందేనని చేసిన ఈ ప్రకటన, ఉభయదేశాల మధ్యా సంబంధాలు మరింత దిగజారాయనడానికి నిదర్శనం. పొరుగుదేశంనుంచి వస్తున్నవారిమీద మరింత నిఘాపెట్టడం, తిరిగిపంపడం వంటివి ఇటీవల పాకిస్థాన్ విస్తృతంగా చేపట్టినా, ఇలా వలసదారులపై ఒకేసారి విరుచుకుపడటం తాలిబాన్‌తో పాకిస్థాన్ దోస్తీ చెడిందనడానికి రుజువు. తమదేశంలో అనధికారికంగా ఉంటున్న అఫ్ఘాన్ వలసదారుల సంఖ్య విషయంలో పాకిస్థాన్‌కు స్పష్టమైన అంచనా ఏమీ లేదు. 17లక్షల మంది వరకూ ఉండవచ్చున్నది ఊహ. అఫ్ఘాన్‌తో అంతర్జాతీయ సరిహద్దు పంచుకుంటూ, పాకిస్థాన్ తాలిబాన్ (టీటీపీ) ఆత్మాహుతిదాడులు అత్యధికంగా జరుగుతూ, గ్రామాలకు గ్రామాలు దానిగుప్పిట్లోకి పోతున్న పరిస్థితుల్లో ఖైబర్ ఫక్తునా?్వ ప్రావిన్సు పాలకులు నియమించిన కమిటీ సూచనమేరకు పాకిస్థాన్ ప్రభుత్వం ఈ తీవ్ర నిర్ణయానికి వచ్చింది. మొత్తం అఫ్ఘాన్ వలసదారుల్లో సగానికిపైగా ఈ ప్రావిన్సులోనే ఉన్నారు. మిగతావారంతా ప్రధాన నగరాలతో సహా దేశమంతా వ్యాపించారు. అందువల్ల, లక్షలాదిమందిని అక్రమమో, సక్రమమో గుర్తించడం, వెనక్కుపంపడం పాకిస్థాన్‌కు అత్యంత క్లిష్టతరమైన, సమస్యాత్మక వ్యవహారం. తమకుతాముగా వెనక్కుపోనివారిని వెతికిపట్టుకోవడం, తరలించడం, నిర్బంధ శిబిరాల్లోనో, లేదా ప్రతిఘటన ఉన్నపక్షంలో జైళ్ళలోనో ఉంచి పోషించడం పాకిస్థాన్‌కు మరింత ఆర్థిక భారం. దశాబ్దాలుగా ఉంటున్న లక్షలాదిమందికి తోడు, రెండేళ్ళక్రితం అఫ్ఘానిస్థాన్ తిరిగి తాలిబాన్‌వశమైనప్పుడు మరో 8లక్షలమంది పాకిస్థాన్ వచ్చిపడ్డారు. అక్రమంగా ప్రవేశించినవారిని అటుంచితే, వీసా గడువుతీరిన తరువాత వెనక్కుపోనివారి సంఖ్య చాలా పెద్దది. పేదలే కాదు, తాలిబాన్‌తో తమకు ప్రాణగండం ఉందన్న భయంతో పారిపోయివచ్చిన వారిలో మాజీ సైనికోద్యోగులు, హక్కుల కార్యకర్తలు, కళాకారులు, పాత్రికేయులు సహా అనేకరంగాలకు చెందినవారు వేలాదిగా ఉన్నారు. కొందరు గుట్టుచప్పుడు కాకుండా నివసిస్తుంటే, అత్యధికులు ఆశ్రయం కోసం యుఎన్‌హెచ్‌సిఆర్‌కు దరఖాస్తుచేసి, సాంకేతికంగా దాని పర్యవేక్షణలో ఉంటున్నారు. ఈ స్థితిలో వారి జోలికిపోవడం ఒక అంతర్జాతీయ సమస్య అవుతుంది. నాలుగుదశాబ్దాలుగా యుద్ధాలు, అంతర్యుద్ధాలు, స్వప్రయోజనాల కోసం అఫ్ఘానిస్థాన్‌నుంచి దేశంలోకి వలసలను యధేచ్ఛగా అనుమతించిన పాకిస్థాన్, ఇప్పుడు హఠాత్తుగా వారిని గెంటివేయడానికి చేస్తున్న ప్రయత్నం ఫలితానివ్వకపోగా తీవ్ర ప్రతికూల పరిస్థితులను సృష్టించబోతున్నది.

# ప్రజల ముంగిటకే మెరుగైన వైద్యం



పల్నాడు జిల్లా .నరసరావుపేట. అక్టోబర్ 6 (ప్రజా పాలన ప్రతినిధి.) నరసరావుపేట పట్టణంలోని 27, 28, 31 వార్డులకు సంబందించిన పాతూరు సచివాలయం దగ్గర "జగనన్న ఆరోగ్య సురక్ష" కార్యక్రమాన్ని జిల్లా వైద్య, విద్యధికారులు, మరియు ప్రజా ప్రతినిధులు వైసిపి నాయకులతో పాటు కలిసి ప్రారంభించిన శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి . ఈ సందర్భంగా శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా అందరికీ ఉచిత ఆరోగ్య వరీక్షలు చేయనున్నారు. ఇంటింటికి వెళ్లి వైద్య సిబ్బంది ప్రతి ఒక్కరికి వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు. ప్రతి కుటుంబాలను వైద్య బృందాలు కలిసి 7 రకాల వైద్య పరీక్షలను నిర్వహించనున్నారు. గ్రామాలలోనే సురక్ష క్యాంపులను నిర్వహించి వారికి కావలసిన వైద్య సహాయాన్ని కూడాను అందిస్తారు. జగనన్న ఆరోగ్య సురక్షతో మరింత మెరుగైన వైద్యం అందించడానికి ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని స్థానికంగానే స్పెషలిస్ట్ డాక్టర్లతో ప్రజలకు కావాల్సిన వైద్యం అందించటం కోసం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని గ్రామ స్థాయి నుంచి జిల్లా కలెక్టర్ స్థాయి వరకు అందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములేనని డాక్టర్ గోపిరెడ్డి తెలిపారు.రాష్ట్రంలో విద్య, వైద్యం కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పెద్దపీట వేస్తూ వేల కోట్ల రూపాయలు కేటాయిస్తున్నారని అన్నారు. దివంగత నేత వైయస్సార్ ఆ రోజుల్లో 104, 108 రాజీవ్ ఆరోగ్యశ్రీ తీసుకువచ్చి ఉమ్మడి రాష్ట్రంలో పేద మధ్యతరగతి వారికి ఆరోగ్యం అందించాలని తపన చెంది ప్రవేశపెట్టిన పథకాల ద్వారా లబ్ధి పొందిన విషయం రాష్ట్ర ప్రజలకు తెలుసు అన్నారు. పేద ప్రజలకు సేవ చేయడం కోసం ఆయన ఒక అడుగు వేస్తే నేను నాలుగు అడుగులు ముందుకు వేస్తానంటూ వైద్య ఆరోగ్య శాఖకు వేలాది కోట్లు కేటాయిస్తూ సుమారు 57 వేల వరకు పోస్టులను భర్తీ చేస్తూ ప్రతి మండలానికి ఒక ఆసుపత్రి, అర్బన్ ప్రాంతంలో ప్రతి 30 వేల మందికి ఒక వైయస్సార్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ కేటాయించి రాష్ట్రంలో ఉన్న పేదలందరి ఆరోగ్యం ప్రభుత్వ బాధ్యతగా పనిచేస్తున్నారని స్పష్టం చేశారు. ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో ఉన్న ప్రతి ఇంటికి వాలంటీర్లు, వైద్య సిబ్బంది సంయుక్తంగా సర్వే నిర్వహించి ప్రతి పేద మధ్యతరగతి ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో పేద ప్రజలకు అండగా నిలబడుతూ పేద ప్రజల అభివృద్ధి సంక్షేమం ధ్యేయంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి ఏకైక ముఖ్యమంత్రిగా గుర్తింపు పొందారని గుర్తు చేశారు.

ప్రతి పేదవాడికి విద్య వైద్యం ఉచితంగా అందించాలని భారతరత్న బిఆర్ అంబేద్కర్ చెప్పిన పదాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారని గౌరవ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, వార్డు ఇంచార్జీలు, మరియు వైద్యాధికారులు, మునిసిపల్ అధికారులు మరియు జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు, వివిధ వార్డులో సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగ దారుల కు అంతరాయము లేకుండా విద్యుత్ సరఫరా



పల్నాడు జిల్లా నరసరావుపేట అక్టోబర్ 6 (ప్రజా పాలన ప్రతినిధి)స్థానిక వాసవి కళ్యాణ మండపం లో నర్సరావుపేట డివిజన్ పరిధి లో ఉన్న సబ్ డివిజన్ రెవిన్యూ అధికారులతో డి. సుబ్బారావు చీఫ్ జనరల్ మేనేజర్ ఆపరేషన్ మరియు మెయింటె నన్స్ ఏపీసీపీడీసీఎల్ విజయవాడ సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమీక్ష లో విద్యుత్ ఆపరేషన్ మరియు మేటైనెన్స్ కి సంబందించిన అన్ని అంశాలపై అధికారులు మరియు సిబ్బంది తో సమీక్ష జరిపారు. ముఖ్యముగా డివిజన్ పరిధిలో ఎలక్ట్రికల్ ప్రమాదాలు వాటి నివారణకు చర్యలు ఏ విధంగా తీసుకోవాలి అని సమీక్ష జరిపారు. విద్యుత్ వాడకం దారుల పట్ల ప్రతి ఒక్క ఉద్యోగి జవాబుదారి తనంగా ఉండాలి అని, కార్యాలయం కి వచ్చిన వినియోగదారుని పట్ల మంచి ధోరణి తో మెలగాలి అని సిబ్బందికి దశ నిర్దేశం చేశారు.విద్యుత్ వాడకం దారులకు అంతరాయము లేకుండా విద్యుత్ ఇవ్వడం జరుగుతుంది అని,మూడు జిల్లా ల లో అనేక నూతన విద్యుత్ ఉపకేంద్రాలు ఏర్పాటు చేసాము అని పేర్కొన్నారు. ప్రతి ఒక్క విద్యుత్ వాడకం దారుడు బకాయిలు లేకుండా బిల్లు లు చెల్లింపులు చేయాలి అని కోరారు. యస్. సి మరియు యస్ టి ల విద్యుత్ వాడకం దారులకు రెండు వందల యూనిట్స్ వరకు జగజ్జీ వన్ జ్యోతి యోజన క్రింద ప్రభుత్వ సబ్సిడీ ద్వారానే ఉచితంగా ఇవ్వడం జరుగుతుంది అని పేర్కొన్నారు. ఈ సమీక్ష సమావేశం లో గుంటూరు జిల్లా సీనియర్ అకౌంట్స్ అధికారి కె. సుబ్బారావు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యస్. శ్రీనివాసరావు, వినుకొండ, సత్తెనపల్లి, నర్సరావుపేట పట్టణ, రూరల్ సబ్ డివిజన్ అధికారులు వారి సిబ్బంది, ఎ. ఎ. ఓ నర్సరావుపేట పి. శ్రీ దీప్తి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి 10.000 ఆర్థిక సహాయం..



ఏర్పేడు మండలం గోవిందవరం గ్రామం 6-10-2023 లో తిరుచానూరు కృష్ణమ్మ గారు,మరణించారు, ఈ విషయాన్ని గ్రామస్తుల ద్వారా సమాచారం అందుకున్న శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి వెంటనే బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించాలని ఆదేశించారు.. ఈ క్రమంలో మండల వైసీపీ ఇంచార్జ్ గున్నేరి కిషోర్ రెడ్డి గారు 10.000/బి రూపాయలు ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులు , ఆ కుటుంబానికి పిల్లల భవిష్యత్తు కోసం మా వంతు సాయం చేస్తాము అని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు మునిరత్నం నాయుడు, కాటయ్య,మహేష్ నాయుడు, శేఖర్ నాయుడు, మునేంద్ర నాయుడు, ముని కృష్ణ యాదవ్ వైఎస్ఆర్ సీపీ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు

## చరణ్ పబ్లిక్ స్కూల్‌లో ఘనంగా ప్రపంచ ఉపాధ్యాయులు దినోత్సవం



గుడివాడ : స్థానిక పెద్దరికపాడులోని చరణ్ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ మాదాసు సత్యనారయణ అధ్వర్యంలో ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు గురువారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకులు రామినేని వెంకటకృష్ణా మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలకు పుట్టుకనిస్తే, భవిష్యత్తుకు పునాదులు వేసేది ఉపాధ్యాయులన్నారు. తోలుత సన్మాన గ్రహీతలు వేంపల అప్పారావు, పల్లపోతు శ్రీనివాసరావు, తుమ్మలపల్లి సుబ్రహ్మణ్యేశ్వర బాబు, కసిట్టి ఉమామహేశ్వరరావులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకలు సూరే గాంధీ, పల్లపోతు మురళి, జనార్ధన్, ఉపాధ్యాయులు పి.రామకృష్ణ, భానుశంకర్, సామి రామ్మోహన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

## కోనసాగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష



గుడివాడ : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని శుక్రవారం మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ ప్రారంభించారు. స్థానిక ఆంధ్రనలంధ్ర పాఠశాల లో పట్టణ ఆరోగ్య కేంద్రం పరిధిలో గల 19,20,21,22,23,24,25 సచివాలయాలకు సంబంధించి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఈసీజీ, కంటి పరీక్షలు, ఆరోగ్య సురక్ష కిట్లులను వైసీపీ పట్టణాధ్యక్షుడు గోర్ల శ్రీనుతో కలసి కమిషనర్ మురళీకృష్ణలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అర్యోగ మిత్రలు, ఎఎన్ఎంలు, వాలంట్రీర్లు సచివాలయం సిబ్బంది, వైసీపి నాయకలు పాల్గొన్నారు.

## బహుజన రాజ్యాధికారం కోసం కృషి చెయ్యండి: పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి ముండ్లపాటి పిచ్చయ్య



తిరుపతి, ప్రజాపాలన ప్రతినిధి: బహుజన రాజ్యాధికారం కోసం కృషి చేయాలి పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి ముండ్లపాటి పిచ్చయ్య కోరారు గురువారం పాత్రికేయు ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాల దాటుతున్న నేటికీ కొన్ని కులాలు అసెంబ్లీ మెట్లు ఎక్కక పోవడం దురదృష్టకరమని 85% శాతం ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు ఏకమైననాడు మనకే రాజ్యాధికారం వస్తుందని అందుకు అనుగుణంగా పూలే అంబేద్కర్ రాజ్యాధి కార సమితి కృషి చేస్తుందని ఆయన అన్నారు.ధనికులకు ఉన్న ఎలక్ట్రానిక్ మీడియా కి దీటుగా స్నేహ టీవీ, మాస్టర్ కి టీవీ, ప్రజా పాలన దినపత్రిక కృషి చేస్తుందని బహుజనుల వార్తలు ప్రచారంలో ముందుంటాయని బహుజనులంతా ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ముఖ్య ఉద్దేశమైన బీసీలను సీఎం చేయాలని ఉద్దేశంతో నడుస్తుందని ఒక ఛాన్స్ బీసీలకు ఇవ్వాలని పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన వారంతా ఏకం కావాలని రాబోయే ఎన్నికల్లో మన జెండా మనమే మోసుకుని పార్టీకి కృషి చేయాలని అందుకు ప్రతి ఒక్క బహుజనులంతా ఏకం అయ్యే రీతిలో త్వరలో కొత్త పార్టీ ఆవిర్భావం చెందుతుందని రాష్ట్రంలో 175 సీట్లు పోటీలో ఉంటుంది కనుక బహుజన సోదరులందరూ ఏకమయ్యే రోజు దగ్గర్లో ఉందని అన్నారు ఒక ఛాన్స్ అంటూ అధికారంలో వచ్చిన పెద్దలు దళితుల సమస్యల పట్ల దళితుల సమస్యల పట్ల ఏమాత్రం శ్రద్ధ చూపకపోగా రాష్ట్రంలో దళితులపై హత్యలు అత్యాచారాలు జరుగుతున్నప్పటికీ సరైన న్యాయం జరగలేదని అందుకు దళిత వ్యక్తులు సీఎమైతే గెలుపు సమస్యలు పట్ల సానుకూలంగా స్పందించి న్యాయం చేసే విధంగా కృషి చేయడం జరుగుతుందని అందుకు ప్రతి ఒక్కరు కొత్త పార్టీని ఆదరించాలని కోరారు. మీడియా బడుగు వర్గాలకే అందుబాటులో ఉంటుందని కంటెంట్ ఓనర్ గా మనమే ఉండవచ్చునని మన వార్తలే పబ్లిక్ చేయడానికి వీలుంటుందని అందుకు కంపెనీ నిర్దేశించిన నియమాల ప్రకారం షేర్ హోల్డర్ గా చేరాలని మన పత్రికలను మనం ఆదరించాలని అందుకు బహుజనలంతా కృషి చేయవలసి ఉంటుందని తెలిపారు

## టిడిపి అధ్వర్యంలో 24వ రోజు నందివాడ నాయకులచే రిలే నిరహార దీక్షలు



గుడివాడ : టిడిపి నాయకుడు చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో స్థానిక టిడిపి కార్యాలయంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారం 24వ రోజు నందివాడ మండలం నాయకులు నిర్వహించారు. ఈ దీక్షలను టిడిపి పట్టణ, రూరల్, నందివాడ మండల అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళీ, దానేటి సన్యాసిరావులు ప్రారంభించారు. ఈ సందర్భంగా రావి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా చంద్రబాబు అరెస్టు ఖండిస్తున్న ఈ గుడ్డి ప్రభుత్వనికి కనబడడం లేదన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ ప్రజలు చూక్కలు చూపిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకలు సర్పంచ్ కాకరాల సురేష్, నంబూరు రాకేష్, ఎస్సీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి మద్దాల ఇసాక్, క్లస్టర్ ఇంచార్జిలు ఉప్పల వెంకటేశ్వరరావు, తాతినేని మురళి, మసిముక్కు వేణు, ఎరికిపాటి రత్నప్రసాద్, పొట్లూరు స్వామి, లక్ష్మీపురం శ్రీనివాసరావు, అదుసుమిల్లి కృష్ణయ్య, కూచిపూడి అజిత్, సింగవరపు ప్రభాకర్, వీర్లా లోకేష్, సన్నాల సుబ్బారావు, కారే అర్జునరావు, కొప్పాక శివప్రసాద్, వంగా యోబు, బోనం శీను, కొండపల్లి సుబ్బారెడ్డి, నందమూరి ఇశ్రాయేలు, కొల్లి సుధాకర్, రాయపాటి రమేష్, చిలకలపూడి నరసింహారావు, కేతినేని వెంకటరావు, మాడపాటి సుబ్బారావు, కొండసాని కుటుంబరావు, కాకరాల సత్యనారాయణ, మాగులూరి జాన్, కొలకలేటి సతీష్, ఇంటూరి రాజేశ్వరరావు, పమిడి నాగరాజు, కుంతమ్ రాజు, కంచర్ల సుధాకర్, మజ్జాడ నాగరాజు, పోలసి ఉమామహేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ప్రవేశపెట్టినపథకం జగనన్న ఆరోగ్య సురక్ష



చీరాల, అక్టోబర్ 06, ప్రజాపాలన : ఆరోగ్యఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్యసురక్ష పథకం,దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల వారికి ఆదర్శంగా మారిందని, వైసిపి నియోజకవర్గ ఇంచార్జి కరణం.వెంకటేష్ బాబు అన్నారు. చీరాల మండలం తోటవారిపాలెం-1 సచివా లయం పరిధిలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో, ఇంచార్జీ కరణం వెంకటేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంచార్జి వెంకటేష్ మాట్లాడుతూ, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణమే ధ్యేయంగా, జగనన్న పేద ప్రజలకు రూపాయి ఖర్చులేకుండా, ఉచిత వైద్యం అందించాలనే సదుద్దేశ్యంతో, ప్రవేశపెట్టిన ఆరోగ్య సురక్ష సేవలను, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. వైద్య సేవలు ఎలా అందుతు న్నాయో పరిశీలించి, ఉచితంగా అందజేస్తున్న మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అర్బన్‌ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, వైసిపి చీరాల మండలఅధ్యక్షులు ఆసాది అంకాళ రెడ్డి, ఆర్‌బికె చైర్మన్ కావూరి రమణా రెడ్డి, పిఎసిఎస్ అధ్యక్షులు బోయిన కేశవులు, చీరాల మండ లం జేసీఎస్ ఇంచార్జీ బుర్ల సాంబశివరావు, జిల్లా ప్రధానకార్యదర్శి బండారు శివపార్వతి, మాజీ సర్పంచ్ రాయపాటి లక్ష్మీపతి, తహసీల్దార్ ప్రభాకరరావు, ఎంపీడీఓ నేతాజీ, ఏపీఎం సుబ్బారావు, నాదెండ్ల కోటేశ్వరరావు, బిట్రా శ్రీనివాసరావు, పర్వతనేని శ్రీను, గుమ్మడి చిన్నబాబు, అందే సాంబశివరావు, గోలకారం సాంబశివరావు, బుర్ల మురళి, మాచర్ల ఆంజనేయులు, షేక్ మస్తాన్, కొండవీటి శ్రీను, దేగల వెంకటేశ్వర్లు, గండూరి వెంకట్రావు,దేగలనాగేశ్వరరావు, పిట్టు పోలయ్య, శీలం వెంకటేశ్వరమ్మ, సచివాలయసిబ్బంది, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష పథకం ట్రైనింగ్ ప్రోగ్రామ్



మేర్లపాక (ప్రజా పాలన ప్రతినిధి. )గ్రామ సచివాలయంలో జగనన్న సురక్ష పథకం ట్రైనింగ్ ప్రోగ్రామ్ విజయవంతంగా నిర్వహించారు. ఈ ప్రోగ్రాంలో మండల లెవెల్ ఆఫీసర్ గాలి రవి జగనన్న సురక్ష పథకం కు సంబంధించిన ముఖ్య విషయాల గురించి చర్చించి తెలపడం జరిగింది. వాలంటీర్లకు, ఆశ వర్కర్, ఏఎన్ఎం ఈ పథకమును ప్రజలకు ఎలా చేరవేయాలి వాళ్ల నుంచి ఆరోగ్యపరమైన సంబంధిత డేటాను ప్రతి ఒక్క కుటుంబంలో సేకరించాలి మరియు జగనన్న ఆరోగ్య సురక్ష పథకం వచ్చే నెల నవంబర్ 9వ తేదీన మేర్లపాక ఎంపీపీ స్కూల్ నందు జరుగునని తెలియజేశారు. సర్పంచ్ గంగాధర్ గారు మాట్లాడుతూ జగనన్న మన రాష్ట్రంలోనే కాక దేశంలోనే జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ప్రతిష్టాత్మకంగా ప్రజలకు అందజేయాలి అనే ఉద్దేశంతో ప్రవేశపెట్టారని కావున ప్రజలందరూ సద్వినియోగం చేసుకోగలరని తెలియజేశారు. ఈ ట్రైనింగ్ ప్రోగ్రాంలో సర్పంచ్ కే. గంగాధర్ మండల్ లెవెల్ ఆఫీసర్ గాలి రవి సెక్రెటరీ జయశ్రీ వెల్ఫేర్ అసిస్టెంట్, ఆశ వర్కర్ లక్ష్మి, ఏఎన్ఎం సుజాత, సర్వేయర్ వినోద్, గృహసారథులు సివి రమణ పసల రమణయ్య, ఏర్పేడు ఎంపీటీసీ భరత్ కుమార్, వాలంటీర్లు పెంచల్ రెడ్డి, చిందేపల్లి వాలంటీర్ ముని కుమార్, అనిల్, చంద్రిక, కే కిరణ్, గురుమూర్తి, సీనియర్ నాయకులు బట్టి మస్తాన్, చంద్ర,

## సెయింట్ ఆన్స్ కళాశాలకు కేర్ యోగా నేచురోపతిక్ మెడికల్ కాలేజితోఅవగాహనాఒప్పందం



చీరాల, అక్టోబర్ 06, ప్రజాపాలన : సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి వారికి, కేర్ యోగా నేచురోపతిక్ మెడికల్ కాలేజీ, పిట్టలవానిపాలెం వారితో అవగాహనా ఒప్పందం కుదిరినట్లు, కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతు ల లక్ష్మణరావు లు సంయుక్తంగా తెలియజేశారు. కేర్ యోగా నేచురోపతిక్ మెడికల్ కాలేజి వారితో, కళాశాల విద్యార్థులకు యోగా, మానసిక ఒత్తిడి నియంత్రణ(స్ట్రెస్ మేనేజ్మెంట్) జీవన విధాన నిర్వహణపై శిక్షణ ఇచ్చుటకు, అవగాహనా ఒప్పందం కుదిరినట్లు,కళాశాల ప్రధాన అధ్యా పకులు డాక్టర్ మొయిద వేణు గోపాలరావు తెలిపారు. ఈ అవగాహన ఒప్పందం క్రింద, విద్యార్థులకు మానసిక వత్తిడిని అధిగమించేందుకై, అవసరమైన యోగా శిక్షణ, మానసిక ఆరోగ్యాన్ని ధృడపరిచేందుకు, అవసరమైన సూచనలు, సలహాలను, కేర్ యోగా నేచురోపతిక్ మెడికల్ కాలేజి వారు విద్యార్థులకు అందజేయటం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు అవసరమైన యోగా శిక్షణ పై ప్రణాళికను రూపొందించి, దాని ప్రకారము విద్యార్థులకు యోగా శిక్షణను ఇవ్వడం జరుగుతుందని, కేర్ యోగా నేచురోపతిక్ మెడికల్ కాలేజి ప్రెసిడెంట్ వి.రాధాకృష్ణ, కరస్పాండెంట్ వి.కిషోర్ కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ యన్.జయలక్ష్మి, అడ్మిన్ ఇన్చార్జి పి.నాగేశ్వరరావు లు తెలియజేశారు. ఈ శిక్షణలో యోగా సనాలు, వివిధ బ్రీతింగ్ ఎక్సర్సైజెస్, రిలాక్సేషన్ పద్ధతులు, మానసిక ఒత్తిడి నియంత్రణకు కావలసిన పద్ధతులను విద్యార్థులకు తెలియజేయ టం జరుగుతుందన్నారు. కేర్ యోగా నేచురోపతిక్ మెడికల్ కాలేజి, పిట్టలవానిపాలెం వారితో, కళాశాల వారికి అవగాహనా ఒప్పందం కుది రిన సందర్భంగా వివిధవిభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

## నరమాలపాడు నుంచి పేటసన్నేగండ్ల వరకు నూతన రోడ్డు ఏర్పాటు చేయాలి



కారంపూడి..అక్టోబర్06...ప్రజాపాలన... ప్రతినిధి..: నరమాలపాడు నుంచి పేటసన్నేగండ్ల వరకు ఆర్ అండ్ బి రోడ్డు అస్తవ్యాస్తంగా ఉందని ప్రభుత్వం వెంటనే స్పందించి నూతన రోడ్డును ఏర్పాటు చేయాలనీ జనసేన పార్టీ మాచర్ల నియోజకవర్గ నాయకులు న్యాయవాది బుసా. రామాంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం అయన మీడియాతో మాట్లాడుతూ ఈ ప్రాంతంలో రోడ్లు అస్తవ్యస్తాంగా ఉండటంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ముఖ్యంగా వాహనదారులు చాలా ఇబ్బందులు పడుతున్నారని వైసీపీ నాయకులు ప్రజాసమస్యల పై స్పందించి ఈ ప్రాంతంలో నూతన రోడ్లు ఏర్పాటు చేసేలా కృషిచేయాలని అయన కోరారు. ఇదే విషయానికి సంబంధించి ఆర్ అండ్ బి అధికారులకు కూడా వినతిపత్రం అందించడం జరిగిందని అయన తెలిపారు. సంవత్సరాలు తరబడి నరమాలపాడు నుంచి పేటసన్నేగండ్ల వరకు రోడ్లు గుంతల మాయంగా మారి అద్వాన్న స్థితిలో ఉందని ఆర్ అండ్ బి అధికారులు తూతూ మంత్రంగా ప్యాచ్ వర్కులు చేసి చేతులు దులుపుకుంటున్నారని ప్రభుత్వ అధికారులు, ప్రభుత్వ పెద్దలు ప్రజల ఇబ్బందులు గమనించి వెంటనే ఈ రోడ్డును ఏర్పాటు చేయాలని అయన కోరారు. అధికారులు స్పందించకపోతే త్వరలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టటానికి సిద్ధంగా ఉన్నామని అయన అన్నారు.

## జగన్ మూల్యం చెల్లించక తప్పదు



నరసాపురం, అక్టోబర్ 6 (ప్రజాపాలన ప్రతినిధి) :తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా 26 వ రోజు శుక్రవారం స్థానిక అంబేద్కర్ సెంటర్లో నరసాపురం మండలం దర్భరేవు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. వీరికి సంఘీభావం తెలుపుతూ నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ పొత్తూరి రామరాజు, పార్టీ సీనియర్ నాయకుడు కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడులు నిరాహార దీక్షలో పాల్గొని మత్స్యకారులు ధరించే వలలు, బుట్టలను చేతపట్టి తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పొత్తూరి రామరాజు, కొవ్వలి రామ్మోహన్ నాయుడులు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ గత 26 రోజులుగా నియోజకవర్గం లోని అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి నిరసన కార్యక్రమాలలో పాల్గొని తమ సంఘీభావం తెలియజేస్తున్నారని తెలిపారు. చంద్రబాబు విడుదల కోసం రాష్ట్ర ప్రజలందరూ ఆవేదన, ఆత్రుతతో ఎదురుచూస్తున్నారని అన్నారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపిన ముఖ్యమంత్రి జగన్ రాబోయే రోజుల్లో దీనికి తగిన మూల్యం చెల్లించక తప్పదని అన్నారు. చంద్రబాబు తనపై బనాయించిన అక్రమ కేసులను కోర్టులలో ఎదుర్కొని కడిగిన ముత్యంలా తిరిగి వస్తారని రానున్న రోజుల్లో ముఖ్యమంత్రిగా ఆయన అధికారం చేపట్టడం ఖాయమని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వాతాడి ఉమామహేశ్వరరావు, కొప్పర్తి రాజు, రేపు పద్మారావు, నల్లూరి సూర్యనారాయణ, భూపతి మంగయ్య నాయుడు, ముస్కుడి రవి, ఆకన సుబ్రహ్మణ్యం, జక్కం కాశి ,మల్లాడి మూర్తి, సంకు భాస్కర నాయుడు, నందా రామకృష్ణ, బస్వాని నాగమణి, ఎం సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

## అద్వాన స్థితిలో వున్న ఆర్ అండ్ బి రోడ్డు ని బాగు చేయండి: నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ నాయకులు డిమాండ్



కారంపూడి.. అక్టోబరు06. .ప్రజాపాలన.. ప్రతినిధి.. పట్టణం లోని తాసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం అద్వాన స్థితిలో ఉన్న ఆర్ అండ్ బి రోడ్డును బాగు చేయండి అని తాసిల్దార్ కు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు .నరమాలపాడు నుండి పేట సన్ని గండ్ల వరకు ప్రమాదకరంగా మారిన రోడ్లు ను మరమ్మత్తులు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి హనుమంతరావు జిల్లా ఉపాధ్యక్షులు కే వెంకటేశ్వర్లు మాచర్ల నియోజకవర్గ కన్వీనర్ నాసరయ్య జీఎస్సిమోర్చ్ నియోజకవర్గ నాయకులు విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి 10.000 ఆర్థిక సహాయం



ప్రజాపాలన న్యూస్ శ్రీకాళహస్తి: తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం గోవిందవరం గ్రామం 6-10-2023 లో తిరుచానూరు కృష్ణమ్మ గారు,మరణించారు, ఈ విషయాన్ని గ్రామస్తుల ద్వారా సమాచారం అందుకున్న శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి వెంటనే బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించాలని ఆదేశించారు.. ఈ క్రమంలో మండల వైసీపీ ఇంచార్జ్ గున్నేరి కిషోర్ రెడ్డి 10.000/బి రూపాయలు ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులు , ఆ కుటుంబానికి పిల్లల భవిష్యత్తు కోసం మా వంతు సాయం చేస్తాము అని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు మునిరత్నం నాయుడు, కాటయ్య,మహేష్ నాయుడు, శేఖర్ నాయుడు, మునేంద్ర నాయుడు, ముని కృష్ణ యాదవ్ వైఎస్ఆర్ సీపీ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు

## దేవాలయాల అభివృద్ధి 1 కోటి 50 లక్షల రూపాయలు మంజూరు ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట అక్టోబర్ 6 ప్రజాపాలన ప్రతినిధి:దేవాల యాల అభివృద్ధికి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రత్యేకంగా కృషి చేస్తున్నారు. దీనిలో భాగంగా నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వవిప్, సామినేని ఉదయభాను కృషితో 15 గ్రామాలలో ఉన్న దేవాల యాల పునర్నిర్మాణం మరియు నూతన దేవాలయల ఏర్పాటుకు గాను టీటీడీ శ్రీవాణి సేవా ట్రస్ట్ ద్వారా 1 కోటి 50 లక్షల రూపాయలు మంజూరైనట్లు ఎమ్మెల్యే కార్యాలయం నుంచి గురువారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు.ఇప్పటికే గతంలో ఉదయభాను కృషి ద్వా రా 11 దేవాలయాలకు గాను కోటి 10 లక్షల రూపా యలు మంజూరు కాగా పనులు శరవేగంగా జరుగు తున్నాయి అని తెలిపారు.కాగా నూతనంగా మంజూ రైన వాటిలో జగ్గయ్యపేట నియోజకవర్గం లోని ఎస్సీ/ఎస్టీ/ బీసీ కాలనీలైన అనుమంచిపల్లి గ్రామంలోని గంగమ్మ తల్లి దేవాలయం,గంద్రాయి గ్రామంలోని శ్రీ పె ద్దమ్మ తల్లి దేవాలయం,అనిగండ్లపాడు ముత్యాలమ్మ తల్లి దేవాలయం,పెనుగంచిప్రోలు గ్రామంలోని ము త్యాలమ్మ తల్లి దేవాలయం,సుబ్బాయిగూడెం గ్రామం లోని శ్రీ గంటలమ్మ తల్లి దేవాలయం,శివాపురం గ్రా మంలోని ముత్యాలమ్మ తల్లి దేవాలయం,శనగపాడు గ్రామంలోని ముత్యాలమ్మ తల్లి దేవాలయం, చిట్యాల గ్రామం నందు వీరాంజనేయ స్వామి దేవాలయం, మా చినేని పాలెం గ్రామంలోని ముత్యాలమ్మ తల్లి దేవాల యం, రామచంద్రపురం గ్రామంలోని కోదండ రామాల యం, ఆలూరుపాడు గ్రామంలో అభయాంజనేయ స్వామి దేవాలయం, దాములూరు గ్రామంలో అంక మ్మ తల్లి దేవాలయం,గుండబోయినపాలెం గ్రామంలో నూకానమ్మ అంకమ్మ తల్లిదేవాలయం,గుమ్మడిదూరు గ్రామంలో భక్తాంజనేయ స్వామి దేవాలయం, నవాబు పేట గ్రామంలో పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయలకు నిధులు మంజూరయ్యాయి.ఈ నిధు లు మంజూరైనందుకుగాను ఆయా దేవాలయాల క మిటీ సభ్యులు గ్రామ ప్రజలు ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డికి ఉదయభాను ప్రత్యేక కృతజ్ఞతలు తెలి యజేశారు.

## గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



పెనుగంచిప్రోలు అక్టోబర్ 5 ప్రజా పాలన ప్రతినిధి రా ష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రో జు సర్పంచ్ వేల్పుల పద్మకుమారి ఆధ్వర్యంలోప్ర భు త్వ విప్ సామినేని ఉదయభాను పెనుగంచి ప్రోలు గ్రా మంలో చేపట్టారు ఈ కార్యక్రమంలో భాగంగా గడపగ డపని సందర్శించి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫ లాలను గూర్చి అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూఏ సమస్యలు లేని చక్కని గడప కోసమే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్ర మాన్ని ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి రూ పొందించారని అన్నారు ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగ న్మోహన్ రెడ్డి అనేక కష్టానష్టాలను భరించి రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపించేందుకు కృషి చేస్తున్నార ని ఆయన అన్నారు.ఒక్కొక్క సచివాలయ పరిధిలో గడపకు మన ప్రభుత్వం కార్యక్రమము పూర్తికాగానే 20 లక్షల రూపాయలు అభివృద్ధి పనుల కోసం మం జూరు అవుతాయని చెప్పారుపెనుగంచిప్రోలు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ వేల్పుల పద్మకుమారి 2వ సచివాలయం పరిధిలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మా ణానికి, అప్పర్ ప్రైమరీ స్కూల్ మంజూరుకు చేయా లని ఉదయభాను కు మెమోరాండం సమర్పించారు. తప్పక తాను మంజూరు చేయిస్తానని ప్రజల హర్ష ద్వానాల మధ్య ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్ర మంలో గ్రామపంచాయతీ సర్పంచ్ వేల్పుల పద్మకు మారి జిల్లా పరిషత్ సభ్యురాలు వూట్ల నాగమణి తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం చైర్మన్ ఇంజ%శీ% చెన్న కేశవరావు..వైస్సార్సీ సి పి రాష్ట్ర నాయకులు వేల్పుల రవికుమార్ పెనుగంచిప్రోలు మండలం మా జీ ఎంపీపీ గూడపాటి శ్రీనివాసరావు మండల రెవె న్యూ తహసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి మండల అభివృద్ధి అధికారి ప్రసాద్, మండల పార్టీ అధ్యక్షుడు కనకపూ డి భాస్కరరావుకాకాని పద్మ, వివిధ శాఖల అధికారు లు సచివాలయ సిబ్బంది, నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి ఢిల్లీ పర్యటన ఆంతర్యం ఏమిటి?



చిత్తూరు, అక్టోబర్ 06 (ప్రజాపాలన న్యూస్): చిత్తూరు తెలుగుదేశం పార్టీ ఆఫీస్ నందు రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి ఇప్పటివరకు 28 సార్లు ప్రజల డబ్బుతో ఢిల్లీకి వెళ్లిన. వెళ్లిన ప్రతిసారి ప్రధానమంత్రి మోడీ గారిని, అమిత్ షా గారిని కలవడం. వెళ్ళినప్పుడల్లా వెంకటేశ్వర స్వామి ఫోటోలు ఇవ్వడం, శాలువుల కప్పడం,బోకే ఇవ్వడం, తప్పించి సాధించింది ఏమిటని చిత్తూరు టిడిపి నాయకులు ప్రశ్నించారు? ఢిల్లీ పర్యటనలకు వెళ్లి నాలుగున్నర సంవత్సరాలలో సాధించింది ఏమిటో ప్రజలకు తెలియజేయాలని. 4.6 సంవత్సరాలలో సాధించలేనిది ఈ నాలుగు నెలల్లో సాధించడానికి ఢిల్లీ వెళ్లారా అని సూటిగా ప్రశ్నించారు?. సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఢిల్లీకి వెళితే తప్పేమిటి అని ప్రశ్నించారు? ప్రజల పక్షాన ఢిల్లీకి వెళ్లిన ముఖ్యమంత్రి ఏమి సాధించారన్నారు ప్రత్యేక హెూదా కాని ,విశాఖ రైల్వే జోన్ గాని ,విశాఖ నుండి చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ గాని ఇతను ప్రాజెక్టులు గానీ, రాష్ట్రానికి రావలసిన ఇతర ప్రాజెక్టులు కానీ విభజన చట్టానికి సంబంధించిన హామీలు గానీ ఏదైనా సాధించారా? సాధించినట్లయితే ప్రజలకు చెప్పవలసిన బాధ్యత ముఖ్యమంత్రి పైనుందన్నారు. మరి ప్రజలకు చెప్పడానికి ముఖ్యమంత్రి కి ఎందుకు భయము... అని సూటిగా ప్రశ్నించారు? ముఖ్యంగా పరిపాలన రాజధానిని విశాఖపట్నం తరలించడానికి ముందస్తుగా చంద్రబాబునాయుడు గారిని అరెస్టు చేయడం జరిగిందని తెలుగుదేశం పార్టీ నాయకులు తెలిపారు. చంద్రబాబు నాయుడు గారు బయటి ఉంటే పరిపాలన రాజధానిని విశాఖ తరలించడం తరం అవుతుందని ముందస్తుగానే ఆయన్ని అరెస్టు చేసి, రాజధానిని విశాఖపట్నం తరలించడానికి కుట్ర పన్నుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ యొక్క సమావేశంలో టిడిపి కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్ ,బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు ధరణిప్రకాష్, మండల కార్యదర్శి ప్రధాన కార్యదర్శి మధు యాదవ్, పార్లమెంటు రైతు కార్యదర్శి జైపాల్, పాల్గొన్నారు.

## హలో బహుజన చలో కోడుమూరు బహుజన గర్జనను జయప్రదం చేయండి



ఆలూరు ప్రజాపాలన ప్రతినిధి : బెహన్ మాయావతి గారి ఆదేశాలతో నేడు మన ఆంధ్ర రాష్ట్ర అధ్యక్షులు గౌరవనీయులు శ్రీ బక్క పరంజ్యోతి గారు రాబోయే 2024లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బీసీలకు 100 సీట్లు కేటాయిస్తామని బహిరంగ ప్రకటన చేశారు అదేవిధంగా ముస్లిం తదితర మైనార్టీలకు కూడా వారు అధికంగా జనాభా ఉన్న ప్రాంతాలలో వారికే ఎమ్మెల్యే ఎంపీ సీట్లు కేటాయించడమే కాకుండా ఎస్సీ ఎస్టీలకు సైతం జనాభా ప్రతిపాదికన చట్టసభలలో ప్రవేశించేందుకు బీఎస్పీ కృషి చేస్తుందన్నారు కావున బహుజనులందరూ బిఎస్పిని గెలిపించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా బహుజన రాజ్యాధికార చైతన్య సభలను నిర్వహిస్తున్నాము అందులో భాగంగా 12- 10 -2023న గురువారం నాడు కోడుమూరు పట్టణంలోనే సంత మార్కెట్ మైదానం నందు బహుజన గర్జన సభలను నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు గౌరవనీయులు శ్రీ భక్కాపరంజ్యోతి గారు మరియు రాష్ట్ర కోఆర్డినేటర్లు బాలయ్య గారు ఆర్జే మలికల గారు గుర్రప్ప గారు మరియు రాష్ట్ర నాయకులు హాజరవుతున్నారు కావున బహుజనులందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని బహుజన సమాజ్ పార్టీ ఆలూరు నియోజకవర్గ అధ్యక్షులు రామలింగయ్య గారు విజ్ఞప్తి చేయుచున్నారు

## అందరికీ ఆరోగ్యమే జగనన్న ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



నందిగామ అక్టోబర్6 ప్రజాపాలన ప్రతినిధిఐతవ రం చందర్లపాడు గ్రామాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష కేం ద్రాలను ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూప్రజల కోసంవారి జీవన ప్రమాణాలను మెరుగుప రచడం కోసం.సీఎం జగనన్న ప్రతిక్షణం పరితపిస్తు న్నారని.పేదలందరికీ ప్రత్యేక వైద్యం అందాలన్న ఉద్దే శంతోనే ఆరోగ్య సురక్ష అమలు చేస్తున్నారన్నారుఅ న్ని విభాగాలు డాక్టర్లను ఒక చోటకు చేర్చి గ్రామంలో నే స్పెషలిస్ట్ వైద్య సేవలు అందించడం దేశంలో ఎ క్కడా లేదని.ఇలాంటి జగనన్న ఆరోగ్య సురక్షను ప్ర జలంతా వినియోగించుకోవాలని సూచించారుఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, వైద్యారోగ్య సి బ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వీరంగారి రాజమ్మ కు మరియు కొమ్మినేని మునెమ్మ కు నివాళు లు అర్పించిన చంద్రగిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని



చంద్రగిరి, (ప్రజాపాలన న్యూస్) అక్టోబర్ 06: చంద్రగిరి పట్టణానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు ఎక్స్ జెడ్పిటిసి వీరంగారి రమేష్ రెడ్డి తల్లి వీరంగారి రాజమ్మ మరియు చంద్రగిరి మండలం యం.కొంగరవారిపల్లి గ్రామానికి చెందిన కొమ్మినేని మునెమ్మ మృతి చెందిన విషయం తెలుసుకున్న చిత్తూరు జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని నాయకులు, కార్యకర్తల తో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు లైఫ్ స్కిల్స్ మరియు ఇంగ్లీష్ ఉచిత సేవలు అందిస్తున్న చేంజ్ మేకర్ సోమిశెట్టి వినీత



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: ఉన్నతి, లాభాపేక్ష లేని సంస్థ 2011లో స్థాపించబడింది. యస్. జి.బి.యస్ ఉన్నతి ఫౌండేషన్ (యస్ యూ యఫ్ ) ద్వారా ఉన్నతి కార్యక్రమం బెంగుళూరులోని యస్ జి. బి. యస్ ట్రస్ట్ ద్వారా రూపొందించబడింది మరియు భారతదేశంలో నిర్వహించబడుతోంది. 2003-2008 నుండి ప్రారంభ సంవత్సరాల్లో, ట్రస్ట్ దాదాపు 320 మంది యువకులకు శిక్షణ ఇచ్చింది. 2008-2012 నుండి తరువాతి సంవత్సరాల్లో ఈ సంఖ్యలు సంవత్సరానికి 600 వరకు పెరిగాయి. యస్. యూ. యఫ్.కింద ప్రోగ్రామ్ యొక్క స్కేలింగ్ నుండి లబ్ధిదారుల సంఖ్య కూడా బహుళ రెట్లు పెరిగింది.జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉన్నతి స్కిల్ సెంటర్ బెంగుళూరు హెడ్ ఆఫీస్ తరపున విద్యార్థులకు ఉచిత సేవలు అందిస్తున్న చేంజ్ మేకర్ సోమేశెట్టి శ్రీ వినీత కమ్యూనికేషన్ స్కిల్స్, లైఫ్ స్కిల్స్, ఇంగ్లీష్, విధార్థులకు బోధిస్తున్నారు. ఆన్ ఎంప్లయ్ మెంట్ విద్యార్థులకు కూడా స్కిల్స్ నేర్పిస్తూ ప్లేస్ మెంట్ కల్పిస్తూ వారి ఉన్నతంగా ఎదుగుదలకు తోడ్పాడుతున్నారు దీనికి సహకరించిన ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ ఇ. చంద్రనాయుడు కు విద్యార్దులు కృతజ్ఞతలు తెలియజేసారు.

## ప్రత్యేక లోక్ అదాలత్ విజయవంతం చేయాలి



ప్రజాపాలన న్యూస్ శ్రీకాళహస్తి :తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్టణంలోని కోర్టు సముదాయం విలేకరుల సమావేశంలో ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో 12 వ అదనపు జిల్లా జడ్జ్ ఎం శ్రీనివాసులు నాయక్ , శ్రీకాళహస్తిసివిల్ జడ్జి బేబీ రాణి అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ కృష్ణప్రియ పాల్గొన్నారు.12 వ అదనపు జిల్లా జడ్జ్ ఎం శ్రీనివాసులు నాయక్ మాట్లాడుతూ......రాబోవు అక్టోబర్ 21 వ తేదీన జరిగే ప్రతేక లోక్ అదాలత్ విజయవంతం చేయాలని అలాగే రెవిన్యూ కేసులు, మోటార్ ఆక్సిడెంట్ కేసులు, ఎల్ ఏ ఓ పీ ( భూమి కబ్జా) కేసులు సంబంధించి మాత్రమే జరుగుతాయని తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకొని కేసుల నుంచి ఉపశమనం పొందాలన్నా రు. ప్రత్యేక లోక్ అదాలత్ ద్వారా అధిక సంఖ్యలో కేసులు పరిష్కరించుకోవడానికి సహకరిస్తూ లోక్ అదాలత్ విజయవంతానికి కృషి చేయాలని, ‘‘రాజీమార్గమే రాజ మార్గంగా’’ ఎన్నుకొని ఎక్కువ కేసులని పరిష్కరించడానికి దోహద పడాలని కోరారు.ఈ లోక్ అదాలత్ కి కోర్టులో దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న కేసుల్లో కక్షిదారులను ఒప్పించి అధిక సంఖ్యలో వాటిని రాజమార్గంలో పరిష్కరించడానికి సమిష్టి కృషి అవసరమని తెలిపారు.

## గంభీరం బంగారమ్మ గుడికి పునః ప్రారంభానికి నిధులు మంజూరు చేసిన టిటిడి శ్రీవాణి ట్రస్ట్



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి అక్టోబర్ 6: విశాఖపట్నం జిల్లా భీమిలి నియోజకవర్గం ఆనందపురం మండలం గంభీరం పంచాయతీలో గౌరవనీయులు శాసనసభ్యులు రాష్ట్ర మాజీ మంత్రివర్యులు అవంతి శ్రీనివాసరావు అభ్యర్థన మేరకు ఈ రోజు అనగా 6/10/2023 ఉదయం 11 గంటల సమయంలో టీటీడీ నుండి శ్రీవాణి ట్రస్ట్ మెంబర్స్ గంభీరంలో ఉన్న శ్రీ బంగారమ్మ తల్లి గుడి పునర్మాణం కోసం పరిశీలించడానికి సింహాచలం నుంచి ఈవో ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ సిరీస్ వర్క్ ఇన్స్పెక్టర్ మోహన్ వచ్చి పరిసరాలను పరిశీలించి గుడి నిర్మాణమునకై నిధులు టీటీడీ శ్రీవాణి ట్రస్ట్ ద్వారా మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి మరియు గంభీరం ఎంపీటీసీ పొట్ట ధనలక్ష్మి రామకృష్ణ మాట్లాడుతూ మా అవంతి గారి పాలనలో గడప గడప,జగనన్న సురక్ష,మరుగున పడిన దేవాలయాలు,ప్రజల భాబోగులు చూడటంలో ఆయనకు ఆయనే సాటి అని పేర్కొన్నారు గ్రామ పెద్దలు రాజనాయుడు ఉప సర్పంచ్ శ్రీను కమిటీ సభ్యులు ఆదినారాయణ చారి శేఖర్ రమణ అప్పలరాజు యోగి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## జగనన్న సురక్షతో సంపూర్ణ ఆరోగ్యం: కృపా లక్ష్మి



చిత్తూరు ప్రజాపాలన ప్రతినిధి :నెల్లూరు నియోజకవర్గం కార్వేటి నగరం మండలం డిఎం పురం పంచాయితీలోని ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డిప్యూటీ సీఎం తనయ వైసీపీ రాష్ట్ర మహిళా నాయకురాలు కె కృపా లక్ష్మి గారు మాట్లాడుతూ ప్రజలందరికీ సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని లక్ష్యంగా ఇంటింటికి జగనన్న ఈ వైద్యాన్ని తీసుకోవచ్చారని అన్నారు. ప్రస్తుతం వివిధ రకాల వ్యాధులతో బాధపడుతున్న దృష్ట్యా ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని ఈ పథకాన్ని తీసుకొచ్చారని జగనన్న సంక్షేమ పథకాలే కాదు మన జీవితాల ను ఆరోగ్యంగా ఉండేలా చేస్తున్నారన్నారు. వైద్య శిబిరంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను పరిశీలించి ఎలాంటి వైద్యుల పరీక్షలు చేస్తున్నారు ఎటువంటి చికిత్సలు అందిస్తున్నారు వివరాలును డాక్టర్లు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్తపల్లి నాగమ్మ మృతి దేహానికి నివాళి అర్పించిన మండల అధ్యక్షులు కామసాని పద్మనాభరెడ్డి



ప్రజా పాలన న్యూస్. చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు నియోజకవర్గ వెదురు కుప్పం మండలం అల్లమడుగు దళితవాడ నందు కీర్తిశేషులు బాలకృష్ణయ్య, కేశవులు తల్లి కొత్తపల్లి నాగమ్మ(80) సంవత్సరాలు స్వర్గస్తులైనారు. మన వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు పద్మనాభ రెడ్డి తెలిసిన వెంటనే వచ్చి మృతదేహానికి నివాళి అర్పించారు ఆ కుటుంబానికి నేనున్నానని భరోసా ఇచ్చారు. ఆ కుటుంబానికి ఎటువంటి సాయం అడిగిన వెంటనే పరిష్కరిస్తారని ధైర్యం చెప్పారు.

## రాష్టానికి జగనే మరొకసారి ముఖ్యమంత్రిగా అవసరమన్నది ప్రజలకు తెలియజేయండి: ఒమ్మి రఘురామ్




జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి :ఆంధ్ర రాష్ట్రానికి జగనే ఎందుకు ముఖ్యమంత్రి గా అవసరమో ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్క పార్టీ సైనికుడి మీద ఉందని, వై యస్ ఆర్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రామచంద్రాపురం పార్టీ పరిశీలకులు, కాకినాడ జిల్లా జె సి యస్ కో ఆర్డినేటర్ ఒమ్మి రఘురామ్ అన్నారు. ఈరోజు రామచంద్రాపురం లయన్స్ క్లబ్ హాలులో రాష్ట్ర మంత్రివర్యులు చెల్లుబోయిన శ్రీనివాస వేణు గోపాల కృష్ణ గారి అధ్యక్షతన జరిగిన నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నేతల సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని వై ఏ పీ నీడ్స్ జగనన్న కార్యక్రమం విధి, విధానాలు, కార్యక్రమం గురించి శిక్షణా శిబిరం నిర్వహించి శిక్షణను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రి వర్యులు వేణు మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని అందరూ బాధ్యతగా తీసుకొని పార్టీని బలోపేతం చేయాలన్నారు. రఘురాం పార్టీ ద్వారా ఇచ్చే ప్రతి సూచన మనందరం తప్పక పాటించాలని కేడర్ కు సూచించారు. రఘురామ్ మాట్లాడుతూ 2014 ఎన్నికల్లో చంద్రబాబు హామీలు ఇచ్చి ఎలా మోసం చేశారు అన్న దాని మీద 10 ప్రశ్నల ప్రజల ముందు ఉంచి సర్వే నిర్వహించాలని, అలాగే జగన్ హామీలు ఎలా నెరవేర్చరో అన్న దాని మీద మరో 10 ప్రశ్నల ప్రజల ముందు ఉంచి సర్వే నిర్వహించాలని తెలియజేసారు. రిజర్వు బ్యాంకు , కేంద్ర ప్రభుత్వ నివేదికలు ఇతర నివేదికల ద్వారా చంద్రబాబు హయాంలో రాష్ట్ర పరిస్థితి ఎలా ఉందో జగన్మోహన్ రెడ్డి గారు వచ్చాక ఎలా ఉందో మరో 8 ప్రశ్నల ద్వారా ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని తెలియజేసారు. గ్రామాల లో పార్టీ జెండాలు ఎగరవేయాలని,గడప గడపకు పార్టీ క్యాడర్ వెళ్ళి పార్టీ విధానాలు, ప్రభుత్వ పథకాలు వివరించాలని కోరారు. చంద్రబాబు పవన్ బూటకం హామీలు ప్రజలకు వివరించాలని సూచించారు. ఆపు చంద్రబాబు నాటకం, జగన్ మా నమ్మకం అని నినదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ ప్రముఖులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పథంలో అబ్బూరు

సత్తెనపల్లి రూరల్ ప్రజాపాలన ప్రతినిధి: ఈ ప్రభుత్వ హయాంలో ప్రతి కుటుంబానికి ,ప్రతి వ్యక్తి కి పారదర్శకంగా సంక్షేమ లబ్ధి అందింది,అబ్బూరు గ్రామానికి మూడేళ్ల కాలంలోనే 15.4 కోట్ల నిధులు ప్రజలకు నేరుగా జమ అయ్యాయని రాష్ట్ర జల వనరుల శాఖామాత్యులు అంబటి రాంబాబు అన్నారు. శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గత మూడు రోజులుగా ఆయన గ్రామంలో పరిధిన్తా 798 గృహాలను సందర్శించారు. ప్రతి ఇంటి కి వెళ్లి ప్రభుత్వం ముద్రించిన సంక్షేమ కరపత్రాలు అందించారు. మంత్రితోపాటు పూర్వ శాసనసభ్యులు యర్రం వెంకటేశ్వర రెడ్డి , ఇతర ప్రజాప్రతినిధులు ఉన్నారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి



ప్రవేశపెట్టిన నవరత్నాల ద్వారా. గ్రామానికి రూ.11.89 కోట్ల సంక్షేమ సాయం, రూ.3.5 కోట్లతో అభివృద్ధి పనులు జరిగాయని ఆయన వివరించారు .

**1535 కుటుంబాలకు రూ.11.89 కోట్ల లబ్ది**

రైతు భరోసా ద్వారా 721 మందికి రూ. 2.56 కోట్లు, అమ్మఒడి ద్వారా 468 మందికి రూ. 1.73 కోట్లు, వైఎస్ఆర్ చేయూత ద్వారా 228 మందికి రూ. 68.25 లక్షలు, జగనన్న తోడు ద్వారా 25 మందికి 2.5 లక్షలు, వైఎస్ ఆర్ ఆసరా ద్వారా 690 మందికి రూ.9.76 లక్షల రుణ మాఫు డ్వాక్రా సంఘాలకు అందింది. డ్వాక్రా సున్నా వడ్డీ రుణాల ద్వారా 848 మందికి రూ.11.65 లక్షలు, క్రాప్ ఇన్సూరెన్స్ ద్వారా 12 మందికి రూ. 48 వేలు, వాహన మిత్ర ద్వారా 29 మందికి రూ.6 లక్షలు, విద్యా దీవెన ద్వారా 265 మందికి రూ 59.64 లక్షలు, వసతి దీవెన ద్వారా 143 మందికి రూ.16.87లక్షలు , వైఎస్ ఆర్ పెన్షన్ కానుక ద్వారా 605 మందికి 4.10 కోట్లు సంక్షేమ సాయం అందింది. ఈబిసి నేస్తం ద్వారా 90 మందికి 13.5 లక్షలు, పేదలందరికీ ఇల్లు పథకంలో భాగంగా 88 మందికి ఇళ్ల స్థలాలు మంజూరు చేయడం జరిగిందని వివరించారు. వైఎస్సార్ యంత్ర సేవ పథకం ద్వారా వివిధ రకాల వ్యవసాయ పరికరాలు ఇవ్వడం జరిగింది

**అభివృద్ధి పనులకు రూ. 3.15 కోట్లు**

నాడు- నేడు పథకం మొదటి విడత ద్వారా స్కూల్ అభివృద్ధికి రూ. 25.21లక్షలు, నాడు- నేడు 2 వ విడతలో రూ.1.80 కోట్లు, 14 ఆర్థిక సంవత్సరంలో డ్రైనేజ్ నిర్మాణము కొరకు. రూ. 28 లక్షలు పనులు, గ్రామంలో ఉపాధి హామీ ద్వారా గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైఎస్సార్ విలేజ్ క్లినిక్ వంటి శాశ్వత భవనాలకు, కి 82.6 లక్షలు మంజూరయ్యాయన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా గ్రామానికి మరో రూ. 20 లక్షలు నిధులు మంజూరవుతాయని వీటితో మిగిలిపోయిన సిమెంట్ రోడ్లు, ఎస్సీ ,ఎస్టీ కాలనీల్లో మురుగు పారే కాల్వ వ్యవస్థ, విధి దీపాలు , ఇతర కల్పిస్తామని అంబటి వివరించారు. కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు యర్రం వెంకటేశ్వర రెడ్డి, రూరల్ మండలం అధ్యక్షులు రాయపాటి పురుషోత్తమరావు, సర్పంచ్ గొలదారి అన్నపూర్ణమ్మ, ఎంపీటీసీ మానుకొండ అలేఖ్య, ఎంపీడీవో సత్యనారాయణ, తహసిల్దార్ సురేష్ నాయక్, పలువురు ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, జెసిఎస్ ఇన్చార్జీలు, క్షేత్రస్థాయి సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్షతో పేద ప్రజలకు శ్రీరామరక్ష: ఎమ్మెల్యే పర్వత



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి :పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించటమే వైస్సార్సీపీ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పర్వత శ్రీ పూర్ణచంద్ర ప్రసాద్ అన్నారు.కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం రాచపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ ఆర్.పవన్ కుమార్ పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే పర్వత ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పర్వత మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రతి పేదవాడికి ఉచిత వైద్యం అందుతుందని,పట్టణంలో వైయస్ఆర్ అర్బన్ హెల్త్ క్లినిక్ లు,గ్రామంలో విలేజ్ క్లినిక్‌లో వైద్య సిబ్బంది,ఆశా వర్కర్లు,వాలంటీర్లు కలిసి ప్రతి ఇంటిని జల్లెడపట్టి సర్వే చేసి బీపీ,షుగర్,హిమోగ్లోబిన్ పరీక్షలు చేసి అవసరాన్ని బట్టి మలేరియా,డెంగ్యూ వంటి ఏడు రకాల పరీక్షలు చేస్తారని తెలిపారు.ఇంటిలో ప్రతి ఒక్కరి ఆరోగ్యంపై ఒక నివేదిక తయారుచేసి ఆరోగ్య శ్రీ పథకాన్ని ఎలా వినియోగించుకోవాలో తెలియచేస్తూ ఆరోగ్యశ్రీ యాప్ డౌన్లోడ్ చేసుకునేలా అవగాహన కల్పిస్తారన్నారు. గర్భిణులు,బాలింతలు,చిన్నారుల్లో రక్తహీనత నివారణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారికి మందులు ఇవ్వడమే కాకుండా మ్యాపింగ్ చేసి ఫుడ్ సప్లిమెంటేషన్ కోసం చర్యలు చేపడతారని తెలిపారు.రాష్ట్రంలో ఖరీదైన వైద్యాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేదలకు ఉచితంగా అందజేస్తున్నారని అలాగే ప్రజారోగ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు.డాక్టర్ వైయస్ రాజశేఖర్రెడ్డి ఆరోగ్యశ్రీ,108 వంటి సేవల ద్వారా పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించారని నేడు ఆయన తనయుడు సీఎం జగన్మోహన్రెడ్డి మరొక అడుగు ముందుకు వేస్తూ ప్రజల దగ్గరికి వైద్య సేవలను తీసుకువెళ్లారని కొనియాడారు.రాష్ట్రవ్యాప్తంగా 45 రోజులు పాటు ఆరోగ్య సురక్ష క్యాంపులు నిర్వహించి బీపీ,షుగర్,కిడ్నీ తదితర రక్తపరీక్షలు ఉచితంగా చేయడమేకాక అవసరమైన వారికి మందులు ఉచితంగా ఇస్తారని తెలిపారు.ఈ క్యాంపులో స్పెషలిస్ట్ డాక్టర్లు ఉండి 60 రకాల వైద్య పరీక్షలు 130 రకాల మందులు ఉచితంగా పంపిణీ చేస్తున్నారని, ప్రజలందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్పెషలిస్ట్ డాక్టర్లతో పాటు స్థానిక పి హెచ్ సి డాక్టర్లు పవన్ కుమార్,గీతా సుధ,ఎమ్మార్వో చిన్నారావు,ఎంపీడీవో రత్నకుమార్,ఎంపీపీ గోళ్ల కాంతి సుధాకర్,మండల జేసీఎస్ ఇంచార్జి రామిశెట్టి చినబాబు,మండల పార్టీ అధ్యక్షుడు పంచాది వీరబాబు,వైస్ ఎంపీపీ బంక్ శ్రీను,వైస్సార్సీపీ నాయకులు గొంతిన సురేష్,సేరు కృష్ణ,మామిడి నరసింహమూర్తి,గంటా మహాలక్ష్మిరావు,కొప్పన గంగారావు,రామిశెట్టి నాని,పినిశెట్టి ప్రకాష్,సామన శివాజీ,రాచపల్లి పి హెచ్ సి సిబ్బంది, సచివాలయం సిబ్బంది,అంగన్ వాడీ సిబ్బంది,గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

## సెరిబ్రల్ పాల్సీ మానసిక వ్యాధి కాదు.. శారీరక రుగ్మత మాత్రమే

**ప్రముఖ పీడియాట్రిక్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ కె. దుర్గా నాగరాజు**




విజయవాడ ప్రజా పాలన ప్రతినిధి: సరైన చికిత్సలు అందించడం ద్వారా సెరిబ్రల్ పాల్సీ రోగులకు సక్రమంగా నడిచేందుకు అవకాశం కల్పించవచ్చని ప్రముఖ పీడియాట్రిక్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ కె. దుర్గా నాగరాజు తెలిపారు. వరల్డ్ సెరిబ్రల్ పాల్సీ డే పురస్కరించుకుని శుక్రవారం సూర్యారావుపేటలోని అను హాస్పిటల్లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన మీడియా సమావేశంలో డాక్టర్ దుర్గా నాగరాజు మాట్లాడుతూ, మెదడులోని కణజాలం దెబ్బతినడం వల్ల సెరిబ్రల్ పాల్సీ సమస్య ఏర్పడవచ్చని అన్నారు. కండరాలు బిగుతుగానూ, వదులుగానూ మారిపోవడం వల్ల సంబంధిత శరీర భాగాలు సక్రమంగా పనిచేయలేవని, మెదడులో దెబ్బతిన్న కణజాలం ఆధారంగా సెరిబ్రల్ పాల్సీ రుగ్మతను మూడు రకాలుగా విభజించారని చెప్పారు.ఈ సమస్య కారణంగా పిల్లల ఎదుగుదల ఆలస్యమవుతుందని, కాళ్లు, చేతులకు సంబంధించిన కండరాలు బిగుసుకుపోయి పిల్లలు నడవడలేకపోతారని అన్నారు. రెండేళ్ల వయసు దాటినా పిల్లలు నడవలేకపోతున్నట్లయితే సెరిబ్రల్ పాల్సీ కారణం కావచ్చని, కండరాల సమతుల్యత లోపించిన కారణంగా కాళ్లు, చేతులు వంకరపోవడం, గూని సమస్య తలెత్తడం గుర్తించవచ్చని తెలిపారు. సెరిబ్రల్ పాల్సీ లక్షణాలను గుర్తించిన వెంటనే చికిత్స ఆరంభిస్తే మెరుగైన ఫలితాలను సాధించవచ్చు. దెబ్బతిన్న మెదడు కణజాలాన్ని సరిచేయడం సాధ్యంకాకపోయినప్పటికీ ఫిజియోథెరపీ, బొటాక్స్ ఇంజెక్షన్లు, ఆపరేషన్ల ద్వారా సెరిబ్రల్ పాల్సీ సమస్యకు చికిత్స అందించవచ్చని చెప్పారు.కండరాల బిగువును బట్టి మూడేళ్ల వయసు దాటిన అనంతరం ఎప్పుడైనా ఆపరేషన్ చేయవచ్చని తెలిపారు. అత్యాధునిక చికిత్సల ద్వారా సెరిబ్రల్ పాల్సీ రోగుల భవిష్యత్తును మెరుగ్గా తీర్చిదిద్దవచ్చని, వారి జీవన స్థితిని మెరుగ్గా మార్చడం మన చేతుల్లోనే ఉందని డాక్టర్ దుర్గానాగరాజు అన్నారు. అను గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ జి. రమేష్ మాట్లాడుతూ, సెరిబ్రల్ పాల్సీ కారణంగా నడవలేని, నడకలో వ్యత్యాసం ఉన్న చిన్నారులకు, కాలు, చేయి వంకర, పుట్టుకతో అంగవైకల్యం ఉన్న పిల్లల కోసం ఈ ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేసినట్లు తెలిపారు. సెరిబ్రల్ పాల్సీ కారణంగా అంగవైకల్యంతో బాధపడుతున్న పిల్లలను తిరిగి నడవగలిగేలా చేసేందుకు డాక్టర్ దుర్గా నాగరాజు చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అను గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ జి. శ్రీదేవి, డాక్టర్ రవికుమార్, డాక్టర్ విశ్వేశ్వరరావు, సెరిబ్రల్ పాల్సీ సమస్యతో బాధపడుతున్న పిల్లలు, వారి తల్లిదండ్రులు, సంరక్షకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## గడపగడపతో ప్రతి గుండెకు చేరువ :ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



చందర్లపాడు అక్టోబర్ 6 ప్రజాపాలన ప్రతినిధి మండ ల పరిధిలోని మండలంలోని "కోనాయపాలెం" గ్రామం లో గడపగడపకు -మన ప్రభుత్వం కార్యక్రమంలో భా గంగా శుక్రవారం శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల బుక్ లెట్ లనుప్రజల కు అందజేశారుఈ సందర్భంగా ఆయనమాట్లాడు తూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రతి గుండెకు చేరువవుతున్నామని.ప్రతి గడపకు వె ళుతూ ప్రజల కష్టసుఖాలు, సంక్షేమం తెలుసుకునే వీ లు కల్పించారన్నారు. నిరుపేదల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు సీఎం జగన్ ప్రత్యేక చర్యలు తీ సుకుంటున్నారని కొనియాడారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి అవినీతికి తావు లేకుండా పారదర్శక పాలన సాగిస్తున్నారని.. జగనన్న పాలనలో గ్రామాభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు మం జూరు చేయడమే కాకుండా గ్రామాలను అన్ని రకాలు గా అభివృద్ధి చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో స్థా నిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాం గ్రెస్ పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలం టీర్లు, తదితరులు పాల్గొన్నారు

## పెనుగంచిప్రోలు అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తా: ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



పెనుగంచిప్రోలు అక్టోబర్ 6 ప్రజా పాలన ప్రతినిధి గడ పగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా పె నుగంచిప్రోలు క ప్రభుత్వ విప్ సామినేని ఉదయభా నువచ్చారు ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ ప్రజలు ఆయనకి ఘన స్వాగతం పలికారు దారి పొడవునా పూలు జల్లుతూ పూలలో ఆయన ముంచెత్తారు స ర్పంచి వేల్పుల పద్మకుమారి ఆధ్వర్యంలో కని విని ఎ రగని రీతిలో ఘన స్వాగతం లభించింది. పెద్ద సంఖ్య లో వందలాదిమంది మహి లు ప్రజలు గులాబీ పూల తో ఆయనపై పూల వర్షం కురిపించారు.మంగళ హార తుల మధ్య కుంకుమ దిద్ది పెద్ద ఎత్తున పూలమాల లు వేసి ప్రియతమ నాయకుడు ఉదయభానును స్వాగతించారుసందర్భంగా ఆయన మాట్లాడుతూ పెనుగంచిప్రోలు పవిత్ర పుణ్యక్షేత్ర మని పెనుగంచిప్రో లు ను అన్ని రంగాలలో తీర్చిదిద్దుతామని హా మీ ఇచ్చారుతనకు తిరుపతమ్మ అమ్మవారు అత్యంత ఇష్టదైవం అని, పెనుగంచిప్రోలు అంటే తనకు చాలా ఇష్టమని చెప్పారు.తనకు ఘన స్వాగతం పలికిన పె నుగంచి ప్రోలు ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపా రు.

## ప్లాస్టిక్ పెనుభూతం అంతమే ప్రతిఒక్కరి జీవితలక్ష్యం కావాలి: పర్యావరణవేత్త కొమెర జాజి



కారంపూడి.. అక్టోబర్06 ప్రజాపాలన ప్రతినిధి...: పట్టణం లోనీ బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు ప్లాస్టిక్ వలన ఈ భూమికి జరుగుతున్న నష్టాలు,భవిష్యత్ తరం ఎదుర్కొనే గడ్డు పరిస్థితులు, చెట్లు పస్తుత అడవులు పరిస్థితి కరపత్రం ఆవిష్కరణ మరియు వివరణ కార్యక్రమం నిర్వహించిన పర్యావరణ వేత్త కుమ్మరి జాజి.ఈ కార్యక్రమానికి స్పందించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, మా పాఠశాల చుట్టుపక్కల,మా పరిరస ప్రాంతాలలో ప్లాస్టిక్ వాడకం ఆపేస్తాము, పక్షులు, చెట్లు రక్షిస్తాము అని ఉపాధ్యాయులు వాగ్దానం చేశారు.



# "టైగర్ నాగేశ్వరరావు" మేకర్స్ గ్రేట్ మూవ్.!




మాస్ మహారాజ రవితేజ హీరోగా బాలీవుడ్ యంగ్ హీరోయిన్ నుపుర్ సనన్ హీరోయిన్ గా దర్శకుడు వంశీ తెరకెక్కించిన భారీ పాన్ ఇండియా చిత్రమే "టైగర్ నాగేశ్వరరావు". మరి కొన్ని నిజ జీవిత రూమర్స్ ఆధారంగా తెరకెక్కించిన ఈ చిత్రం ట్రైలర్ తో మరిన్ని అంచనాలు అయితే సెట్ చేసుకుంది.మరి మేకర్స్ కూడా పాన్ ఇండియా వైడ్ గా ఓ గ్రాండ్ అండ్ ప్రామిసింగ్ రిలీజ్ కి ప్లాన్ చేస్తూ ఇపుడు ఆ ప్రమోషన్స్ లోనే ఫుల్ బిజీగా ఉండగా లేటెస్ట్ గా మేకర్స్ తీసుకున్న ఓ ఇంట్రెస్టింగ్ మూవ్ గ్రేట్ అని చెప్పాలి. ఈ చిత్రాన్ని మేకర్స్ సైన్ లాంగ్వేజ్ లో కూడా రిలీజ్ చేస్తున్నట్టుగా తెలుపుతున్నారు. అంటే కేవలం సైగలతో మాత్రమే కమ్యూనికేట్ చేయడానికి వాడే బాష ఇది.కొందరు దివ్యంగులు చెవిటి మూగ కలవారు కమ్యూనికేట్ చేసే భాష ఇది. మరి వారికి కూడా అర్థం అయ్యే తరహాలో టైగర్ నాగేశ్వరరావు చిత్రాన్ని మేకర్స్ ఇప్పుడు ప్లాన్ చేస్తున్నారు. మరి ఇది నిజంగా ఒక గ్రేట్ మూవ్ అని చెప్పాలి. అయితే మొదట ట్రైలర్ ని రిలీజ్ చేసి తర్వాత చిత్రాన్ని కూడా ఇండియన్ సైన్ లాంగ్వేజ్ లో రిలీజ్ చేస్తున్నట్టుగా ఇప్పుడు కన్ఫర్మ్ అయ్యింది.

# ఓటిటి పార్ట్నర్ ని లాక్ చేసుకున్న "మ్యాడ్"




లేటెస్ట్ గా టాలీవుడ్ లో రిలీజ్ అయ్యిన ఓ యూత్ ఫుల్ ఫన్ రైడ్ చిత్రమే "మ్యాడ్". యంగ్ నటీనటులు నార్నె నితిన్, సంగీత్ శోభన్ మరియు రామ్ నితిన్ లు హీరోలుగా గౌరీ ప్రియ, ఆనంతిక, గోపిక ఉదయన్ లు హీరోయిన్స్ గా దర్శకుడు కళ్యాణ్ శంకర్ తెరకెక్కించిన ఈ చిత్రం ఇప్పుడు యువతను ఆకట్టుకుంటుంది. ఇక ఈ చిత్రం అయితే పోస్ట్ థియేట్రికల్ రిలీజ్ ఓటిటి హక్కులు ఎవరికి లాక్ అయ్యాయి అనేది కన్ఫర్మ్ అయ్యింది.ఈ చిత్రం స్ట్రీమింగ్ హక్కులు అయితే దిగ్గజ స్ట్రీమింగ్ సంస్థ నెట్ ఫ్లిక్స్ వారు సొంతం చేసుకున్నారు. దీనితో ఈ సినిమాని అయితే నెక్స్ట్ నెట్ ఫ్లిక్స్ లో చూసి ఎంటర్టైన్ కావచ్చు. ఇక ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించగా సితార ఎంటర్టైన్మెంట్స్ మరియు ఫార్చ్యూన్ 4 సినిమాస్ వారు నిర్మాణం వహించారు. రఘుబాబు, అనుదీప్ కేవీ తదితరులు ముఖ్య పాత్రల్లో నటించారు.

# 'లియో' కి అది ప్లస్ అవుతుందా? మైనస్ అవ్వనుందా?



'విక్రమ్' తో పాన్ ఇండియా స్థాయిలో సెన్సేషనల్ సక్సెస్ ని దక్కించుకున్న దర్శకుడు లోకేష్ కనగరాజ్ ప్రస్తుతం విజయ్ తో రూపొందించిన 'లియో' సినిమాతో వచ్చేందుకు రెడీ అవుతున్నాడు. దసరా కానుకగా అక్టోబర్ 19న విడుదల కాబోతున్న లియో సినిమాకు సంబంధించి నిర్మాత లలీత్ కుమార్ చేసిన ప్రకటన ప్రస్తుతం హాట్ టాపిక్ గా మారింది. లియో సినిమాను మల్టీప్లెక్స్ ల్లో కాకుండా సింగిల్ స్క్రీన్ థియేటర్లలో మాత్రమే విడుదల చేయబోతున్నట్లుగా ట్విట్టర్ ద్వారా లలీత్ ప్రకటించాడు. ఈ మధ్య కాలంలో మల్టీ ప్లెక్స్ ల ద్వారా మాత్రమే నిర్మాతలకు అధిక లాభాలు వస్తున్నాయి అనేది బాక్సాఫీస్ వర్గాల టాక్. అలాంటిది లియోను మల్టీప్లెక్స్ రిలీజ్ స్కిప్ చేయడం విడ్డూరంగా ఉందంటూ టాక్ వినిపిస్తుంది. ఉత్తర భారతంలో ఎక్కువగా మల్టీప్లెక్స్ ల్లో సినిమాలను ఎంజాయ్ చేస్తూ ఉంటారు. కనుక అక్కడి ప్రేక్షకులు లియో సినిమాను మిస్ అవుతామనే ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మేకర్స్ తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ విషయంలో నిర్మాత లలీత్ కుమార్ మరోసారి స్పందిస్తాడేమో చూడాలి. నిజంగానే మల్టీ ప్లెక్స్ రిలీజ్ ను స్కిప్ చేసినట్లయితే లియో సినిమాకు అది ప్లస్ అవుతుందా లేదా మైనస్ అవుతుందా అనే లెక్కలు వేస్తున్నారు. రెండు వేల సింగిల్ స్క్రీన్ థియేటర్లలో లియోను విడుదల చేసే విధంగా ప్లాన్ చేస్తున్నారు. కనుక మల్టీప్లెక్స్ రిలీజ్ లేకున్నా కూడా భారీగా వసూళ్లు నమోదు అయ్యే అవకాశాలు ఉన్నాయని కొందరు బాక్సాఫీస్ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల విడుదల అయిన లియో ట్రైలర్ కి మంచి స్పందన వచ్చింది. లోకేష్ మరో సారి అద్భుతాన్ని ఆవిష్కరించినట్లు అనిపిస్తుందని... మరో యూనివర్స్ లోకి లోకేష్ లియో తో తీసుకు వెళు తున్నట్లుగా అనిపిస్తుందని విజయ్ ఫ్యాన్స్ నమ్మకంతో ఉన్నారు. త్రిష హీరోయిన్ గా నటించిన ఈ సినిమాలో సంజయ్ దత్ తో పాటు ఎంతో మంది ప్రముఖులు నటించారు.

# దేవర : ఎన్టీఆర్, సైఫ్ మొదలు పెట్టిన 'వార్'



యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ దర్శకత్వంలో రూపొందుతున్న దేవర సినిమా గురించి గత రెండు మూడు రోజులుగా తెగ చర్చ జరుగుతోంది. మీడియా ముందుకు వచ్చి పుకార్లకు తావు ఇవ్వకుండా దర్శకుడు కొరటాల శివ తమ దేవర సినిమాను రెండు భాగాలుగా విడుదల చేయబోతున్నట్లుగా ఫుల్ క్లారిటీ ఇవ్వడం తో ఫ్యాన్స్ హ్యాపీగా ఉన్నారు. రెండు భాగాలకు సంబంధించిన షూటింగ్ ను ఒకే సారి పూర్తి చేస్తారా లేదంటే మొదటి భాగం విడుదల అయిన తర్వాత రెండో భాగం కు సంబంధించిన షూటింగ్ ని మొదలు పెడతారా అనేది తెలియాల్సి ఉంది. ప్రస్తుతానికి హైదరాబాద్ లోని ప్రముఖ స్టూడియో లో వేసిన ప్రత్యేక సెట్ లో ఎన్టీఆర్, సైఫ్ అలీ ఖాన్ల మధ్య భీకర యాక్షన్ సన్నివేశాల చిత్రీకరన జరుపుతున్నారట.పెద్ద ఎత్తున ఫైటర్స్ పాల్గొంటున్న ఈ యాక్షన్ సన్నివేశాలకు సంబంధించిన విశేషాలు ఎన్టీఆర్ ఫ్యాన్స్ కి కిక్ ఇస్తున్నాయి. సైఫ్ అలీ ఖాన్ తో ఎన్టీఆర్ చేస్తున్న వార్ సన్నివేశాలు సినిమాకే హైలైట్ అన్నట్లుగా నిలుస్తాయట. ఇటీవలే అండర్ వాటర్ సన్నివేశాలను చేసిన ఎన్టీఆర్ ఇప్పుడు సైఫ్ తో వార్ లో పాల్గొంటున్నాడు. బాలీవుడ్ స్టార్ హీరో అయిన సైఫ్ అలీ ఖాన్ తో యాక్షన్ సన్నివేశాల్లో ఎన్టీఆర్ ఎలా కనిపించబోతున్నాడో అంటూ ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.. మొత్తానికి దేవర సినిమాపై అంచనాలు మరింత పెంచే విధంగా ఈ యాక్షన్ సన్నివేశాలకు సంబంధించిన విషయాల గురించి చర్చ జరుగుతోంది. జాన్వీ కపూర్ హీరోయిన్ గా ఈ సినిమాలో నటిస్తున్న విషయం తెల్సిందే. సైఫ్ అలీ ఖాన్ తో ఎన్టీఆర్ చేస్తున్న వార్ సన్నివేశాల తర్వాత జాన్వీ కపూర్ తో రొమాంటిక్ కమ్ లవ్ సన్నివేశాలను చేస్తాడేమో చూడాలి. యాక్షన్ తో పాటు ఎంటర్టైన్మెంట్ ని కూడా సమపాళ్లలో ఉండే విధంగా కొరటాల 'దేవర' ని రూపొందిస్తున్నాడు. దేవర మొదటి పార్ట్ వచ్చే ఏడాది సమ్మర్ కానుకగా రాబోతుంది. రెండో పార్ట్ కి సంబంధించిన విడుదల తేదీ విషయంలో క్లారిటీ ఇవ్వాల్సి ఉంది. 2025 లో రెండో పార్ట్ వస్తుందేమో చూడాలి. మరో వైపు హిందీ 'వార్ 2' కోసం ఎన్టీఆర్ రెడీ అవుతున్న విషయం తెల్సిందే. 2024 లో వార్ 2 రాబోతుంది.

# "భగవంత్ కేసరి" ట్రైలర్ లాంచ్ కి వేదిక ఖరారు.!




నందమూరి నటసింహం నందమూరి బాలకృష్ణ హీరోగా దర్శకుడు అనిల్ రావిపూడి కాంబినేషన్ లో తెరకెక్కిస్తున్న మాస్ ఎంటర్టైనర్ చిత్రం "భగవంత్ కేసరి" కోసం అందరికీ తెలిసిందే. మరి ఈ చిత్రం రిలీజ్ కి దగ్గరకి వస్తుండగా మేకర్స్ నిన్ననే సాలిడ్ అప్డేట్ సినిమా ట్రైలర్ రిలీజ్ పై అందించారు. దీనితో అయితే భగవంత్ కేసరి ట్రైలర్ ఈ అక్టోబర్ 8న విడుదల చేస్తున్నట్టుగా కన్ఫర్మ్ చేశారు.ఇక ఇదిలా ఉండగా ఈ చిత్రం ట్రైలర్ రిలీజ్ కి అయితే ఓ వేదికని ఫిక్స్ చేసినట్టుగా ఇప్పుడు మేకర్స్ రివీల్ చేశారు. ఈ ట్రైలర్ లాంఛ్ ని అయితే యూనిర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ హన్మకొండ వరంగల్ లో గ్రాండ్ గా లాంచ్ చేస్తున్నట్టుగా తెలిపారు. దీనితో అయితే భగవంత్ కేసరి జాతర అక్కడ నుంచే మొదలు కానుంది అని చెప్పాలి. ఇక ఈ చిత్రానికి థమన్ సంగీతం అందిస్తుండగా షైన్ స్క్రీన్ సినిమాస్ వారు నిర్మాణం వహిస్తున్న సంగతి తెలిసిందే.

# సంక్రాంతి పోటీలో నలిగి పోయేది ఎవరో...!



ప్రతి ఏడాది సంక్రాంతికి స్టార్ హీరోల సినిమాలు చిన్న హీరోల సినిమాలు విడుదల అవ్వడం కామన్. 2023 సంక్రాంతికి చిరంజీవి మరియు బాలయ్య లు పోటీ పడ్డ విషయం తెల్సిందే. తమిళ్ మూవీ వచ్చినా కూడా చిరు, బాలయ్య లు ఆ డబ్బింగ్ సినిమాను కనిపించకుండా చేశారు. ఇక 2024 సంక్రాంతి సినిమాల గురించి ప్రస్తుతం ఆసక్తికర చర్చ జరుగుతోంది. వచ్చే ఏడాది సంక్రాంతికి ప్రభాస్ 'కల్కి' సినిమాను విడుదల చేయాలని భావించారు. కానీ కొన్ని కారణాల వల్ల ఆ సినిమా వచ్చే పరిస్థితి లేదు. దాంతో ఇతర సినిమాలు చాలానే సంక్రాంతి బరిలో దిగబోతున్నాయి. ఇప్పటికే మహేష్ బాబు గుంటూరు కారం సినిమా ను సంక్రాంతికి విడుదల చేయబోతున్నట్లు అధికారికంగా ప్రకటించారు. కచ్చితంగా సంక్రాంతికి త్రివిక్రమ్, మహేష్ బాబులు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. సంక్రాంతికి నాగార్జున నటిస్తున్న 'నా సామిరంగా' సినిమా విడుదల కాబోతుంది. షూటింగ్ ప్రారంభం సమయంలోనే సంక్రాంతికి వచ్చి తీరుతాం అంటూ మేకర్స్ ప్రకటించడంతో కచ్చితంగా నాగ్ సినిమా సంక్రాంతికి వచ్చే అవకాశాలు ఉన్నాయి అంటూ ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ వినిపిస్తుంది. తాజాగా సంక్రాంతికి విడుదల అవుతున్న సినిమాల జాబితాలో సైంధవ్ కూడా చేరింది. వెంకటేష్ హీరోగా నటిస్తున్న సైంధవ్ సినిమా ను సంక్రాంతి కానుకగా విడుదల చేయడం ద్వారా పోటీ మరింత రసవత్తరంగా మారబోతుంది. నాగార్జున మరియు వెంకటేష్ లు గతంలో బాక్సాఫీస్ వద్ద పోటీ పడ్డ సందర్భాలు ఉన్నాయి. అందులో ఎక్కువ శాతం వెంకటేష్ విజయాన్ని సొంతం చేసుకున్నాడు. అయితే ఈసారి వీరిద్దరితో పాటు మరి కొన్ని సినిమాలు కూడా రాబోతున్నాయి. సంక్రాంతికి ఇంకా మూడు నెలల సమయం ఉంది కనుక ఇప్పటికే కమిట్ అయిన సినిమాలు వాయిదా పడవచ్చు.. మరికొన్ని సినిమాలు వచ్చి చేరినా చేరవచ్చు.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.